

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 11 ఫిబ్రవరి 2026 | పేజీలు 11





# అధికారులు మారినా.. మారని బోర్డులు

- ఐరాల మండల పరిషత్‌లో నిర్లక్ష్యం
- ఐరాల ఎంపీడీవో ఆఫీసులో ప్రజా సమాచార అధికారిణి భువనేశ్వరి
- ఐరాల మండల అభివృద్ధి అధికార్లు మారిన సమాచార హక్కుచట్టం బోర్డులో మారని వైనం
- పట్టించుకోని ప్రజాసమాచార అధికారి
- శాశ్వతంగా సీనియర్ అసిస్టెంట్ పేరు

**ఐరాల, మేజర్ న్యూస్:** జిల్లా ఉన్నత అధికారుల పర్య వేక్షణ కరువైందని చెప్పడానికి ఐరాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేయించిన ప్రజా సమాచార హక్కు చట్టం2005 సూచిక బోర్డులో నేటివరకు పరిపాలన అధికారి, ప్రజా సమాచార అధికారిణి గా ఎస్.ఎం భువనేశ్వరి పేరు సంబందిత అధికార్లు మార్చి ప్రస్తుతం ఐరాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారిగా ఎ. చంద్ర శేఖర్ రెడ్డి పేరు ను మార్చక పోవడమే నిదర్శనం అని స్థానిక ప్రజలు వాపోతు న్నారు. ఐరాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంముందు భాగంలో సమాచార హక్కు చట్టం 2005 వివరాలు తెలియజేసే బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రభుత్వ అధికార్లు సమాచార హక్కు చట్టం 2005 నిబంధనలు ప్రకారం ప్రస్తుత పరిపాలన అధికారి, ప్రజా సమాచార అధికారి, పేరు,మొబైల్ నెంబరు ,అదేవిధంగా సీనియర్ సహాయకులు, సహాయక ప్రజా సమాచార అధికారి, వారి పేరు వారి మొబైల్ నెంబరు, ఐరాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి అప్పిలేట్ అథారిటీ వారి మొబల్ నెంబరు నమోదు చేయాల్సి ఉంది.అయితే సంబంధిత ప్రభుత్వ అధికార్లు పట్టించు కొక పోవడం చేత ఐరాల మండల ప్రజా పరిషత్ అధికార్లు అశ్రద్ధ వహించడం కారణంగా ఐరాల మండల అభివృద్ధి అధికార్లు మిగతా 2లో..



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా భక్తకన్నప్ప ధ్వజారోహణం

వివరాలు 8లో



## రేపు జేఈఈ మెయిన్స్ ఫలితాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** ఎన్టీఏ ఆధ్వర్యంలో గత నెల 21 నుంచి 29వ తేదీవరకు పది రోజుల పాటు జరిగిన జేఈఈ మెయిన్స్ సెషన్-1 పరీక్షల ఫలితాలను గురువారం విడుదల చేయనున్నట్లు ఎన్టీఏ తెలిపింది. జిల్లా నుంచి సెష న్-1 పరీక్షలకు సుమారు 15వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. సెషన్-2 పరీక్షల దరఖాస్తుల గడవు ఈనెల 25 తో ముగియనుంది. ఏప్రిల్ 2 నుంచి 9వ తేదీవరకు సెషన్-2 పరీక్షలు నిర్వహించను న్నట్లు ఎన్టీఏ అధికారులు షెడ్యూల్ ను ప్రకటించారు.



- ఆక్రమణ భూమిలో రాత్రికి రాత్రి వెలసిన మామిడి మొక్కలు
- రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు
- సమాచారం ఇవ్వలేదని ముగ్గురు రెవెన్యూ సిబ్బందికి మెమోలు

## కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమణ

2 లో..



8 లో

## భక్తులతో మమేకమైన టీటీడీ చైర్మన్

- టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలు సేకరణ
- శ్రీవారి సేవకులతో కలిసి అన్న ప్రసాదాలను వడ్డించిన చైర్మన్
- సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయని చైర్మన్‌కు భక్తుల కృతజ్ఞతలు




## కార్యకర్తకు.. అండగా ఎమ్మెల్యే

**- మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సాయం**

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్ :** మండలంలోని డిఎం జనవాడ గ్రామానికి చెందిన ముని చంద్ర ఇటీవల ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్నారు. ఇతను నిరుపేద కుటుంబం. బ్రతుకు జీవనం కోసం కష్టంగా ఉన్న తరుణంలో నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ కరుణించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు మంగళవారం ముని చంద్ర స్వగ్రామంలో కలుసుకుని ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చెంగల్ రాయలు మండడి, గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్, ఏపీ మాల స్టేట్ డైరెక్టర్ పొన్న యుగంధర్, ప్రధాన కార్యదర్శి రాజన్ , కార్వేటి నగరం సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ రాజు, చిత్తూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రవి యాదవ్ , చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి మురళీమోహన్ , కృష్ణాపురం డ్యాం చైర్మన్ అన్నామలై , సీనియర్ నాయకులు తలారి మునికృష్ణ , గోపిశెట్టిపల్లి పలని రెడ్డి , డిఎం పురం మాజీ ఎంపిటిసి రాధాకృష్ణ , డియంపురం మాజీ సర్పంచ్ వెంకట ముని, గణేష్ రాజు , కార్వేటినగరం సొసైటీ సీఈవో దుష్యంత్ రెడ్డి , గోవిందరాజులు ,మహేష్ , జనసేన కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**బిజెపి జిల్లా ఓ బి సి ఉపాధ్యక్షుడిగా**

## వెంకటేష్ యాదవ్



**ఎస్ ఆర్ పురం, మేజర్ న్యూస్:** చిత్తూరులోని బిజెపి పార్టీ ఆఫీసులో జరిగినటువంటి ఓబీసీ మోర్చా సమావేశంలో జిల్లా ఓబీసీ అధ్యక్షుడు కైలాసం జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడిగా రెండవసారి వెంకటేష్ యాదవ్ ఎంపిక చేశారు.. వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి రెండవసారి ఈ బాధ్యతను అప్పజెప్పిన మా జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, జీడి నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేంద్రన్ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రంగుల గోపి శ్రీనివాసరావు ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కైలాసం ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన బాధ్యతను శక్తివంచన లేకుండా, పార్టీని ముందుకి తీసుకువెళ్తానన్నారు.

## బావిలో దిగి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



**బైరెడ్డిపల్లి:** మండల పరిధిలోని నెల్లిపట్ల గ్రామ పంచాయతీ ఎస్టీ కాలనీకి చెందిన యానాది గజేంద్ర (31) ప్రమాదవశాత్తు బాయిలోకిదిగి మృతి చెందాడు. ఇదే గ్రామానికి చెందిన మున్నెప్ప వ్యవసాయ బావి లోనికి మోటర్ మరమ్మత్తుకై దిగుతుండగా కాలుజారి ప్రమాదవశాత్తు నీళ్లలో పడి మృతి చెందడం జరిగినది. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి మరణించడంతో ఇతని కుటుంబం దిక్కులేనిదయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అధికారులు మారినా.. మారని బోర్డులు..

## మొదటిపేజీ తరువాయి

ఎంత మంది మారినా సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డులో మాత్రం ప్రజా సమాచార అధికార్లు మార్పక పోవడం గమనార్హం. గతంలో ఐరాల మండల అభివృద్ధి అధికారి,అప్పిలేట్ అథారిటీలు గా సంవత్సరాలుగా విధులు నిర్వహించిన నాగరాజు, ధనలక్ష్మి, సమాచాం హక్కు చట్టం 2005 సూచిక బోర్డులో పేర్లు నమోద చేయక పోవడం చేత ఐరాల మండలో సమాచార హక్కు చట్టం 2005 ద్వారా సమా చారం కోరే దరఖాస్తు దారులు ఈ సమాచార హక్కు చట్టం బోర్డు సూచి అర్థం కాని స్థితిలో పడిఉన్నారు. వారం రోజులు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించిన ఎస్.ఎం.భువనేశ్వరి పేరును శాశ్వతంగా ఉంచడంచేత సంభందించిన అధికార్లుకు సమాచార చట్టం 2005 పైనిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహించిన జె.ఈశ్వర్ గతంలో బదిలీ పై వెళ్లి నప్పుడు కరుణ కన్నన్ అనే వ్యక్తి సుమారు 5 సంవత్సరాలు గా సీని యర్ అసిస్టెంట్గా సహాయ ప్రజా సమాచార అధికారిగా విధు లు నిర్వహించిన సమాచార హక్కు చట్టం 2005 బోర్డులో ఆయన పేరు నమోదు చేయక పోవడం శోచనీయం. గతంలో సీనియర్ అసిస్టెంట్గా సహాయ ప్రజా సమాచార అధికారిగా విధులు నిర్వహించి బదిలీ పై వెళ్లి తిరిగి వచ్చిన సీనియర్ అసిస్టెంట్ జె.ఈశ్వర్ పేరు మాత్రం శాశ్వతంగా ఉందని ఆపేరును అదేవిధానంగా కొనసాగిస్తూ గతం లో ఐరాల మం డల అభివృద్ధి అధికారిగా ఉన్న పేరు మీద ఒక వైట్ పేపర్ అతికించి చేతులు దులుపుకొన్నారు. కావున ఎప్పటికైనా జిల్లా సంబంధిత ఉన్నతఅధికార్లు స్పందించి ప్రస్తుతం ఐరాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి ,అప్పిలేట్ అథారిటీ పేరుగా ఎ. చంద్ర శేఖర్ రెడ్డి గాపేరు సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డులో మార్చి సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పీ చెంచు బాబు

**చిట్టమూరు మేజర్ న్యూస్** మహాశివరాత్రి సందర్భంగా మండలం లోని యాకశిరి తిప్పపై కొలువైన గౌరీ సమేత భూపతీశ్వర స్వామి,యాకశిరి పాటిమిట్టలోని కామాక్షీ సమేత నగరీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు రెండురోజులు జరుగనున్న సందర్భంగా భక్తులకు సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఆయా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు ఆలయ కమిటీ చైర్మన్ లు బసివిరెడ్డి కృష్ణారెడ్డి,పెల్లేటి వెంకటసుబ్రహ్మణ్యం నాయుడు,తేడేపా మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.ఆలయ పరిసరాలను, ప్రాంగణంలోని క్యూలైన్లను పరిశీలించి పలు సూచ నలు చేశారు.ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని,భక్తులకు మంచినీరు, క్యూలైన్లు దృఢంగా ఉండాలని, అవసరమైన అత్యవసర గేట్లను ఏర్పాటు చేయాలన్నారు.రద్దీ సమయాలలో క్యూలైన్ల లో తొక్కిసలాట లేకుండా ఉండేదుకు సెక్యూరిటీని, శివసేవకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.విఐపీల కంటే సామాన్య భక్తులకు దర్శనాలు, మెరుగైన వసతులు కల్పించాలన్న డిఎస్పీ చెంచుబాబు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.ఆయనతోపాటు స్థానిక ఎస్ఐ నాగరాజు,పోలీస్ సిబ్బంది,స్వామి సేవకులు వెంకట కృష్ణారెడ్డి,తదితరులు ఉన్నారు.

# కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమణ

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** అనంతపురం- చెన్నై జాతీయ రహదారిలోని రొంపిచెర్ల మండలం బండకింద పల్లె గ్రామపంచాయతీలో రూ.3కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అయింది. దీనిపై కమ్మెళ్ళ పల్లె, మాట్లోళ్ళ పల్లి గ్రామస్తులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. అయితే రెవెన్యూ అధికారులు సకాలంలో స్పందించక పోవడంతో ఆక్రమణదారులు రెండు, మూడు రోజులుగా సర్వేనెంబర్ 36 లో సుమారు 0.75 సెంట్ల భూమిని జేసీబీతో చదును చేసి చుట్టూ ముళ్ళు కంచెను ఏర్పాటు చేసి మామిడి మొక్కలు కూడా నాటేశారు. గత 20 రోజుల క్రితం అదే భూమిలో బడబళ్ళ వంక నుంచి ఎర్రబాపన చెరువుకు పోతున్న సప్లై ఛానల్ ను పూడ్చివేసి పది సంవత్సరాల క్రితం మామిడి చెట్లను నాటారని నీరు రావడం లేదని రైతులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆక్రమణ దారుడిపై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దీంతో వారు సప్లై ఛానల్ ను ఇరిగేషన్ ఏఈ మునిశేఖర్ పరిశీలించారు. అక్కడ సప్లై ఛానల్ ఆనవాలు కూడా లేకపోవడంతో సప్లై ఛానల్ గుర్తించాలని రెవెన్యూ అధికారులను కోరారు. అయితే ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు కొందరు ఆక్రమదారుడికి తొత్తుగా మారిపోయారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి సప్లై ఛానల్ ను పునరుద్ధరణ చేసి ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**నిర్లక్ష్యం చేసిన ముగ్గురు రెవెన్యూ సిబ్బందికి మెమోలు: ఇంచార్జి తహసీల్దార్**

జాతీయ రహదారి పక్కనే ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అవుతున్న బండకింద పల్లి వీఆర్వో సురేంద్ర వీఆర్ఏలు ఇర్ఫాన్ అలీ, లక్ష్మణ్ లకు మెమోలు ఇచ్చినట్లు ఇంచార్జి తహసీల్దార్ కిరణ్ కుమార్ మంగళవారం తెలిపారు. సప్లై ఛానల్ ఆక్రమణకు గురైందని ఇరిగేషన్ అధికారులు మాకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదన్నారు. వెంటనే ఆక్రమణదారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని తెలియజేశారు.

## విద్యానగర్ లో జాబ్ మేళా



**కోట, మేజర్ న్యూస్** కోట మండలం విద్యానగర్లోని యన్. బి. కె.ఆర్. సైన్స్ & ఆర్ట్స్ కాలేజీ లో సోమవారం జరిగిన జాబ్ మేళాలో 350 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని లక్ష్య ఫౌండేషన్ ఏ.పి. ప్లేస్మెంట్ మేనేజర్ దువ్వూరు భాను చంద్రారెడ్డి ప్రోజెక్ట్ మేనేజర్ భారతి చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కళాశాల కోఆర్డినేటర్ తిరుపతి రాజేశ్ విచ్చేసిన 20కి పైగా కంపెనీ ప్రతినిదులకు కళాశాలలో సకల యేర్పాట్లు చేశారు కాగా విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులలో 86 మందికి ఉద్యోగాలకు ఎంపిక కాబడ్డారు 45 మందిని షార్ట్ లిస్ట్ లో పెట్టడం జరిగింది ఎంపిక కాబడినవారికి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఓ. చంద్రశేఖర్ రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ పి.దేవ డా.గాది శ్రీనివాస్ నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి సేవా వృద్ధాశ్రమానికి 'రాక్ వర్త్ కంపెనీ చేయూత..



**సూళ్లూరుపేట, మేజర్న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని మన్నే ముత్తేరి గ్రామంలో ఉన్న సాయి సేవ వృద్ధాశ్రమానికి శ్రీ సిటీ లోని రాక్ వర్త్ కంపెనీ అధినేత శైలేష్ కుమార్ సింగ్ కుమారుడు షర న్ష్ కుమార్, పుట్టిన రోజు సందర్భంగా ముందుగా సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సాయి సేవా వృద్ధాశ్రమానికి ఒక నెల రోజులకు సరిపడ బియ్యం, ఉప్పు , పప్పులు, నూనే, ఇవ్వడమే కాకుండ అన్న దానం చేయడం జరిగింది. దీంతో ఆశ్రమంలో ఉన్న వృద్దులు షర న్ష్ కి దేవుడు నిండు నూరేళ్ళు చల్లగా ఉంటాడాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు పి మస్తాన్ బాబు, రాక్ వర్త్ కంపెనీ శ్రీరామ్ రాయన్, మోహన్ బాబు, రమేష్, అడ్మిన్ టీమ్ ఇని యన్, తదితరులు పాల్గొన్నారు.

## పునర్విక శ్రీ ప్రాణరక్షణకు సైకిల్ యాత్ర



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** జన్యు సంబంధిత వెన్నుము క కండరాల క్షీణత వ్యాధి తో బాధపడుతున్న 9 నెల ల చిన్నారి పునర్విక శ్రీకి పునర్జన్మ కల్పించాలనే సంకల్పంతో కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణానికి చెందిన శ్రీను సైకిల్ యాత్ర చేపట్టాడు. కర్నూలు జిల్లా వెల్దుర్తి పట్టణానికి చెందిన పునర్విక శ్రీ చికిత్సకు రూ.16 కోట్ల విలువైన జోల్గెన్స్మా ఇంజక్షన్ అవసరమని వైద్యులు సూచించారు. మీడియా ద్వారా తెలుసుకున్న శ్రీను, పేద తల్లిదండ్రులకు తన వంతు సహాయ సహకారం అందించాలనే ఉద్దేశంతో కాకినాడ నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించి వెల్దుర్తి చేరుకొని అక్కడి నుండి 15వ రోజు రొంపిచెర్ల మండలానికి చేరుకున్నాడు. కాకినాడ నుంచి చెన్నై వరకు ఈ సైకిల్ యాత్ర సాగిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాకినాడ నుంచి సైకిల్ యాత్రగా బయలుదేరిన శ్రీను రొంపిచెర్లకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రొంపిచెర్ల దుకాణదారులు, మెడికల్ షాప్ వారు, బట్టల దుకాణ యజమానులు, స్థానికులు తమ వంతు సహాయ సహకారాలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

## కప్పగుంటలో చోరీ స్టేషన్ లో ఫిర్యాదు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని పాలచూరు పంచాయతీ పరిధిలోని కప్పగుంట కండ్రిగలో నివాసం ఉంటున్న పగడాల గీత ఇంట్లో చోరీ జరిగిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది.బాధితురాలు తెలిపిన వివరాలు మేరకు కప్పగుంట కండ్రిగ లో అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న ఆమె తన తల్లి ఆరోగ్యం బాలేదని నాయుడుపేట పట్టణంలో తల్లితో పాటు ఉంటున్నారు.ఈ క్రమంలో 8 తేదీ ఫిబ్రవరి నా ఇంటికి తాళం వేసుకొని నాయుడుపేట రాగ 10 తేదీ ఉదయం తమ ఇంట్లో చోరీ జరిగిందని సమాచారం అందటంతో తన నివాసానికి చేరుకొని పరిశీలించారు.ఈ చోరీలో 3 సవర్ల బంగారు అర కిలో వెండి చోరీకి గురైనట్లు ఆమె గుర్తించింది. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.

# ఎస్‌టియు ధర్నాను విజయవంతం చేయండి



## చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈ నెల 13వ తేదీ చిత్తూరు కలెక్టరేట్ వద్ద ఎస్ టి యు ధర్నా నిర్వహించడం జరుగుతుందని చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు చిత్తూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముందు ఎస్ టి యు రాష్ట్ర శాఖ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేయాలని చేపడుతున్న దశల వారి ఉద్యమ కార్యక్రమం కొరకు రూపొందించిన కరపత్రికను ఎస్ టి యు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రోపాధ్యాయ సంఘం చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చేముందు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఎన్నికల ప్రణాళికలో పలు హామీలు ఇవ్వడం జరిగింది, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని, ఎదురుచూసినప్పటికీ రెండు సంవత్సరాలు కావస్తున్న నిరాశే ఎదురవుతున్నది. 2023 జూలై నుండి అమలు కావలసిన పిఆర్ సి ఆలస్యం అవుతున్నందున పెరిగిన ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతి మంజూరు చేయాలని వెంటనే 12 వ పిఆర్ సి కమిటీకి చైర్ పర్సన్ నియమించి ఆలస్యం కాకుండా అమలు చేయడానికి కృషి చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని , 2003 డీఎస్సీ ద్వారా ఎంపికై 2004 సెప్టెంబర్ ఒకటో తేదీ తర్వాత ఉద్యోగంలో చేరిన వారికి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన మెమో నెం 57 ను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పోలీసులకు వర్తింపజేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరాజులు రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు ప్రస్తుతం 34 వేల కోట్ల రూపాయలు దశలవారీగా చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ టి యు సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ టి యు రాష్ట్ర సీనియర్ నాయకులు గంటా మోహన్ మాట్లాడుతూ 11 వ పిఆర్ సి బకాయిలు, డిఎ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు, పిఎఫ్ మెడికల్ బిల్లుల చెల్లింపులు కొండలా పేరుకుపోతున్నాయని 2024 జనవరి నుండి 4 విడుతల డిఎ మంజూరు చేయవలసి ఉండగా కేవలం ఒక్క డిఎ తో సరిపెట్టిందని, పదవి విరమణ అనంతరం వచ్చే పెన్షన్ సౌలభ్యాలతో పిల్లల పెళ్లిళ్లు గృహ నిర్మాణం వంటి పనులు పెట్టుకున్న పెన్షనర్ల ఆశలు అడియాసలు చేస్తూ గత 15 నెలలుగా గ్రాట్యుటీ చెల్లించడం లేదని, సరెండర్ లీవు బకాయిలు రెండు సంవత్సరాలుగా చెల్లించలేదు వెంటనే చెల్లించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ లోపు సమస్యలు పరిష్కారం చేయకపోతే ఫిబ్రవరి 25వ తేదీ చలో విజయవాడ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు చిత్తూరు అర్బన్ రూరల్ డివిజనల్ కన్వీనర్లు ఢిల్లీ ప్రకాష్, ప్రసిత్, మహిళా కన్వీనర్లు రాధాకుమారి, అమరావతి, విశ్రాంత ఉపాధ్యాయులు బాలచంద్రారెడ్డి, గుణశేఖరన్ మరియు సంఘ నాయకులు చంద్రన్, సుబ్రహ్మణ్యం పిళ్ళై, మధుబాబు, పెద్దబ్బ రెడ్డి, విజయ్ కుమార్, చేతన్, గణపతి, సురేష్, హరీష్, కళ్యాణ్ కుమార్, జానకిరామ్ వెంకటేష్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

-అధునాతన టెక్నాలజీతో అధిక దిగుబడులకు అవకాశం
-కిసాన్ మేళా ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు




**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వా లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. జాతీయ మాంస పరిశోధన సంస్థ, ఎస్వీ పశువైద్య కళాశాల సంయుక్తంగా కిషన్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరుకాగా ముఖ్య అతిథి ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.జె.వి.రమణ, కిసాన్ మేళా చైర్మన్ డా॥ పి.జగపతి రామయ్య, విస్తరణ అధికారి డా శోభమణి అధ్యక్షత జరిగిన కిషన్ మేళాను ఘనంగా ప్రారంభించి, ఏర్పాటు చేసిన వివిధ విభాగాల స్టాల్స్ ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల్లో టెక్నాలజీని ఉపయోగించుకుని రైతుల ఆదాయం రెట్టింపుకు కిసాన్ మేళాలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. ఉపాధి హామీ పథకం కింద రేషన్ కార్డులు కలిగిన రైతులకు 90 శాతం రాయితీతో మినీ గోకులాల నిర్మాణంకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఆవులు, గొర్రెలు, మేకలతో పాటు ఇతర పశు



పులకు వచ్చే వివిధ రకాల వ్యాధుల నివారణకు అవసరమైన అన్నిరకాల టీకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదని చెప్పారు. అలాగే 75 శాతం సబ్సీడితో మేలు జాతి గడ్డి విత్తనాలు, యాభై శాతం సబ్సీడితో దాణా, ఎనభై శాతం సబ్సీడితో పశుభీమా పథకం ఇలా ఎన్నో పథకాలను రైతులకు వీలైనంత మేర ఎక్కువ సబ్సీడిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అందిస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద సంవత్సరానికి ఇరవై వేల రూపాయలను మూడు విడతల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. రైతు కళ్లలో సంతోషమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. వెటర్నరీ వి డాక్టర్ జె వి రమణ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం విశ్వవిద్యాలయం చేపట్టిన వివిధ కార్యక్రమాలు గురించి వివరించి రైతులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలియ చేశారు. డా శోభమణి రైతులుకు వివిధ స్టాళ్లను సందర్శించి అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. జాతీయ మాంస పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్ర వేత్త డా॥ బసవారెడ్డి మాట్లాడుతూ ఈ కిసాన్ మేళాలో సాంకేతిక పరిజ్ఞానం తో రైతులు అధిక రాబడిని, విలువ ఆధారిత ఉత్పత్తులతో లాభం పొంద వచ్చని తెలియజేశారు. దాదాపు750 మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి, జనసేన పార్టీ నాయకులు వెటర్నరీ కళాశాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తొండమాన్ పురంలో కోయిల్ అల్వార్ తిరుమంజనం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ,** శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం తొండమాన్ పురంలో 15 తేదీ నుండి బ్రహ్మోత్సవాలు సందర్భంగా కోయిల్ అల్వార్ తిరుమంజనం ఆలయాన్ని శుద్ధి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఆంజనేయరాజు ఆల ఇన్స్పెక్టర్ సుధీర్ ప్రధాన అర్చకులు రమణ స్వామి, కృష్ణ స్వామి బాబు స్వామి మాధవస్వామి ఆలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## పేదలకు సంజీవనిలా సీఎం రిలీఫ్ ఫండ్

కష్టకాలంలో అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ

**సూళ్లూరుపేట,మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, పదవి భాధ్యతలు చేపట్టిన తరువాత సూళ్లూరుపేట నియోజిక వర్గం అభివృద్ధికి నిదుల కోసం అటు మంత్రులతో ఇటు అధికారులతో వినతి పత్రాలు ఇస్తూనే నియోజక వర్గంలో



ఉన్న బడుగు బలహీన వర్గాల ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టి ప్రవేటు ఆసుపత్రిలో వైద్యం చేసుకొని డిచ్ఛార్జ్ అయిన వారికి ఒక డాక్టర్ గా ఏదో ఒక రకంగా ఆదుకోవాలన్న ఒక ఆలోచన తో ఒక అడుగు ముందుకు వేసి ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద వారి కుటుంబానికి వైద్యం ఖర్చులను బట్టి అందు లో కొంత నగదును చెక్ ల రూపంలో లబ్దిదారులకు అందజేస్తూ కష్ట కాలంలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ఆపద్బాందవులు గా నిలుస్తూ ఉన్నారు. ఇప్పటికి గడిచిన 2 సంవత్సరాలలో సుమారు 4 కోట్లు రూపాయిల పై చిలుక లబ్ది దారులకు అందజేశారు. అభివృద్ధికి నిదుల కొరతతో అభివృద్ధికి ఆటంకం ఏర్పడినా పేదల ఆరోగ్యం పట్ల చూపిస్తున్న డాక్టర్ నెలవల విజయ శ్రీ కి , బడుగు బలహీన వర్గాల్లో మాత్రం మంచి పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ.. తిరుపతి జిల్లా సూళ్లూరు పేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా 26 మంది లబ్ధిదారులకు రూ 27 లక్షల 19 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మ్మెల్యే మాట్లాడుతూ మొత్తం ఈ రెండు సంవత్సరాలలో 4 కోట్ల19 లక్షలు చెక్కులు పంపిణీ చేశామని తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన ఆనవాళ్లు కూడా కనిపించని పరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు పేదలకు ఎంతో అండగా నిలుస్తున్నారని, వైద్యబిల్లులతో దరఖాస్తు చేసుకున్న వారికి ఉదారంగా సాయం అందిస్తున్నారని, పేదలందరి తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ధన్యవాదములు తెలియజేశారు. పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఐఓసీఎల్ గ్యాస్ ప్లాంటును తనిఖీ చేసిన టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్ న్యూస్:** టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు తిరుమలలోని కాకులమానుతిప్ప వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఐఓసీఎల్ గ్యాస్ ప్లాంటును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 5 నెలల ముందు తిరుమలలో ఐఓసీఎల్ ప్లాంటుకు శంకుస్థాపన చేశామని చెప్పారు. మార్చి నెలలో నిర్మాణం పూర్తి చేసి మే నెల నుండి ఈ ప్లాంటు ద్వారా కార్యాకలాపాలు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ ప్లాంటును రోజుకు 40 టన్నుల బయో గ్యాస్ ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా టీటీడీకి సంవత్సరానికి 1.52 కోట్లు ఆదా అవుతుందని, అంతేకాకుండా చెత్తను పునర్వినియోగించడంతో తిరుమల డంపింగ్ యార్డులో చెత్త పేరుకుపోకుండా ఉంటుందని తెలిపారు.




## పురపాలక సంఘ కార్యాలయము, గూడూరు

ఇ-ప్రోక్యూర్ మెంట్ టెండరు ప్రకటన

టెండర్ నోటీసు Roc.No.325/2025/E1 తేది:11-02-2026

గూడూరు పురపాలక సంఘం (నెల్లూరు జిల్లా) పరిధిలో 15వ ఆర్థిక సంఘ అన్-టైడ్& నిధులు మరియు సాధారణ నిధులతో అంచన వ్యయం రూ. 7.10 లక్షలతో 2 పనులకు (Tender ID:897441, 897436) షార్ట్ టెండర్లు పిలవడమైనది సదరు పనులకు టెండర్ షెడ్యూలు ప్రారంభ తేది 11.02.2026 ఉదయం 10:30 గంటల నుండి మరియు బిడ్ దాఖలు చేయడానికి చివరి తేది 19.02.2026 సాయంత్రం 3:00 గంటల వరకు మరియు 15వ ఆర్థిక సంఘ అన్-టైడ్ నిధులతో సుమారు రూ. 6.50 లక్షల అంచనా విలువ గల 2 పనులకు గాను (Tender ID:897425, 897434) టెండర్లు పిలవడమైనది. సదరు పనులకు టెండర్ షెడ్యూలు ప్రారంభ తేది: 11.02.2026 ఉదయం 10:30 గంటల నుండి మరియు బిడ్ దాఖలు చేయడానికి చివరి తేది: 27.02.2026 సాయంత్రం 3:00 గంటల వరకు. ఇతర పూర్తి వివరాలను ఇ-ప్రోక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అయిన www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 9885439447, 9100890511 ను సంప్రదించగలరు.

కమీషనరు/-
గూడూరు పురపాలక సంఘము

# టీటీడీకి రూ.30 లక్షలు విరాళం



**తిరుమల, మేజర్ న్యూస్:** హైదరాబాద్ కు చెందిన స్మార్ట్ సాఫ్ట్ వేర్ అండ్ మోహన్ ఇండస్ట్రీస్ ఎండీ యలమంచిలి మదన్మోహన్ రావు మంగళవారం టీటీడీకి రూ.30 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. సదరు విరాళాన్ని శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు, ఇతర ట్రస్టులకు వినియోగించాలని దాత చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.



**టీటీడీకి రూ.10 లక్షలు విరాళం:** గుంటూరుకు చెందిన ఎన్.సుధారాణి టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు మంగళవారం రూ.10,01,116 విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.





## భక్తిమార్గంలో సమాజ శాంతి నెలకొల్పడమే ప్రధాన లక్ష్యం

**తిరుమల మేజర్ న్యూస్:** శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం ప్రారంభోత్సవంలో టీటీడీ జేఈవో (వైద్య, విద్య) డాక్టర్ ఏ.శరత్. టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు ద్వారా భక్తిమార్గంలో సమాజ శాంతి నెలకొల్పే ప్రధాన లక్ష్యమని టీటీడీ జేఈవో (వైద్య, విద్య) డాక్టర్ ఏ.శరత్ అన్నారు. తిరుమలలో మూడురోజుల పాటు నిర్వహించిన శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవ కార్యక్రమం ఆస్థాన మండపంలో మంగళవారం ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఈఓ భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుమలలో నిర్వహించిన మెట్లోత్సవం కార్యక్రమం ద్వారా ధర్మ ప్రచారం, సనాతన ధర్మ సంరక్షణకు కృషి చేస్తున్నామన్నారు. గ్రామ గ్రామాల నుండి విచ్చేసిన వాలంటీర్లు, సేవకులు స్వామివారి ప్రతినిధులుగా భక్తిని ప్రజల్లో వ్యాప్తి చేయాలన్నారు. భక్తిమార్గమే వ్యక్తిగత శాంతికి, కుటుంబ శాంతికి, సమాజ శాంతికి పునాదని, శ్రీవేంకటేశ్వర స్వామి నామస్మరణే దీనికి మూలమన్నారు. దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు మాట్లాడుతూ ఒక్కసారి మెట్లోత్సవంలో పాల్గొంటే 108 సార్లు స్వామివారిని దర్శించుకున్న పుణ్యఫలం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవచనకర్తలు, ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటకకు చెందిన భజన మండలి సభ్యులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వావలంబని పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో విస్తరించి, మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించండి

- స్త్రీలు స్వయం సంవృద్ధిని సాధించేందుకు అవకాశం కల్పించండి
- లోక్ సభలో భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- స్వావలంబని పథకం వివరాలను కేంద్ర నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖను కోరిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
- సానుకూలంగా స్పందించి, లిఖిత పూర్వక సమాధానం ఇచ్చిన యూనియన్ మినిస్టర్ జయంత్ చౌదరి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వం ఉన్నత ఆశయంతో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన "స్వావలంబని పథకాన్ని" ఆంధ్రప్రదేశ్లో విస్తరించి, మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించి, మహిళా సాధికారతకు పెద్దపీట వేయాలని కేంద్ర నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. తద్వారా స్త్రీలు స్వయం సంవృద్ధిని సాధించేందుకు వీలవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ప్రజా సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ పథకాలను.. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశంలో ఆంధ్రప్రదేశ్కు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన "స్వావలంబని పథకాన్ని" ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు తన వంతు పాటుపడున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం లోక్ సభలో స్వావలంబని పథకానికి సంబంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా కోరినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. ఇందులో ముఖ్యంగా దేశవ్యాప్తంగా స్వావలంబిని పథకం కింద ఉన్నత విద్యా సంస్థల సంఖ్య ఎంత వ్యవస్థాపకత అవగాహన కార్యక్రమం, వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమం కింద నమోదు చేసుకున్న మహిళా విద్యార్థుల మొత్తం సంఖ్య ఆంధ్రప్రదేశ్లో ఉన్నత విద్యా సంస్థలకు కార్యక్రమాన్ని విస్తరించినందుకు ప్రభుత్వం ప్రణాళికలు కలిగి ఉందా అయితే కవర్ చేయాలని ప్రణాళిక చేసిన సంస్థల సంఖ్యతో పాటు టైం వివరాలేంటి అలాగే స్వావలంబిని పథకం అమలు కోసం కేటాయించిన, ఆమోదించబడిన, విడుదల చేసిన మొత్తం నిధుల వివరాలు, విత్త నిధులు, మెంటర్షిప్, అవార్డుల కోసం కేటాయించిన ఫండెంత..? అదేవిధంగా ప్రభుత్వం, స్వావలంబిని పథకం కింద నైపుణ్య అభివృద్ధి సంస్థల మధ్య ఏవైనా భాగస్వామ్యాలు లేదా అవగాహన ఒప్పందాలు ఏర్పాటు చేయబడ్డాయా, అయితే, దాని వివరాలేంటి కార్యక్రమం ఫలితాలను ట్రాక్ చేయడానికి ఏదైనా పర్యవేక్షణ లేదా అంచనా విధానం ఉందా..? అన్న అంశాలకు సంబంధించిన వివరాలను లోక్ సభలో కేంద్ర నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ కోరినట్లు ఆయన తెలిపారు. దీనికి సంబంధిత శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తక్షణం స్పందించి, లిఖిత పూర్వకంగా తమకు సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు. నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆయోగ్ వుమెన్ ఎంటర్ప్రెన్యూర్షిప్ ప్లాట్ఫారమ్తో నాలెడ్జ్ పార్టనర్గా సహకారంతో, స్వావలంబిని - ఒక మహిళా వ్యవస్థాపకత కార్యక్రమాన్ని ఫెబ్రవరి, 2025లో అస్సాం, మేఘాలయ, మిజోరం, ఉత్తర ప్రదేశ్ , తెలంగాణాలకు చెందిన ఆరు ఉన్నత విద్యా సంస్థలు విశ్వవిద్యాలయాలలో పైలట్ ప్రాజెక్ట్గా ప్రారంభించిందని కేంద్ర నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ లిఖితపూర్వకంగా అందించిన సమాధానంలో తనకు తెలియజేసినట్లు ఆయన అన్నారు. మంత్రిత్వ శాఖ తన స్వయంప్రతిపత్త సంస్థలైన, నోయిడాలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ స్మాల్ బిజినెస్ డెవలప్మెంట్ , గువాహతిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. స్వావలంబిని పైలట్ ప్రాజెక్ట్, యువతిని ఆలోచన నుండి విజయవంతమైన సంస్థ సృష్టికి మార్చడంలో సహాయపడటానికి ఒక నిర్మాణాత్మక, బహుళ-స్థాయి శిక్షణ విధానాన్ని పరిచయం చేస్తుందనీ ఈ ప్రాజెక్ట్ మహిళా విద్యార్థులలో వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందించడం, వృత్తిగా వ్యవస్థాపకతను కొనసాగించడానికి అవసరమైన మద్దతు విధానాలు, పథకాలు, వనరులు , నెట్వర్క్ల అవగాహనతో వారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అంతేకాకుండా స్వావలంబిని ప్రాజెక్ట్ కోసం లక్ష్య సమూహంలో ఉన్నత విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాల నుండి 1200 మహిళా విద్యార్థులు ఉన్నారనీ చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., వారు అధిగమించిన సవాళ్లు, స్వయంగా వ్యాపారాలను స్థాపించడానికి ఉపయోగించిన వ్యూహాలను హైలైట్ చేస్తూ విద్యార్థులకు అవేర్నెస్ కల్పిస్తాయని ఆయన చెప్పారు. దీర్ఘకాలిక ప్రభావాన్ని నిర్ధారించడానికి, కార్యక్రమం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కూడా కలిగి ఉంటుందని, ఇక్కడ పాల్గొనే విశ్వవిద్యాలయాల నుండి ఫ్యాకల్టీ సభ్యులు ఐదు రోజుల శిక్షణా సమావేశానికి లోబడి ఉంటారనీ, ఈ చొరవ విద్యావేత్తలకు వారి సంస్థలలో ఆశావహ మహిళా వ్యవస్థాపకులకు మెంటర్షిప్ , మార్గదర్శకత్వం చేయడానికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తుందన్నారు. ఐతే ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్యక్రమాన్ని విస్తరించడానికి ఎటువంటి ప్రతిపాదన పరిశీలనలో లేదని కేంద్ర నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ తెలియజేయడంతో.., స్పందించిన తాను..స్వావలంబని పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో విస్తరించి, మహిళా వ్యవస్థాపకులకు ఆర్థిక స్వాతంత్ర్యం, స్వయం సమృద్ధిని సాధించేందుకు వీలు కల్పించాలని, తద్వారా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు దోహద పడినట్లు అవుతుందని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు.

# రూ. 3 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమణ

- సమాచారం ఇవ్వలేదని ముగ్గురు రెవెన్యూ సిబ్బందికి మెమోలు
- ఆక్రమణ భూమిలో రాత్రికి రాత్రి వెలసిన మామిడి మొక్కలు
- రైతులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** అనంతపురం- చెన్నై జాతీయ రహదారిలోని రొంపిచెర్ల మండలం బండకింద పల్లె గ్రామపంచాయతీలో రూ.3కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అయింది. దీనిపై కమ్మెళ్ళ పల్లె, మాట్లోళ్ళ పల్లి గ్రామస్థులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. అయితే రెవెన్యూ అధికారులు సకాలంలో స్పందించక పోవడంతో ఆక్రమణదారులు రెండు, మూడు రోజులుగా సర్వేనెంబర్ 36 లో సుమారు 0.75 సెంట్ల భూమిని జేసీబీతో చదును చేసి చుట్టూ ముళ్ళు కంచెను ఏర్పాటు చేసి మామిడి మొక్కలు కూడా నాటేశారు. గత 20 రోజుల క్రితం అదే భూమిలో బడబళ్ళ వంక నుంచి ఎర్రబాపన చెరువుకు పోతున్న సప్లై ఛానల్ ను పూడ్చివేసి పది సంవత్సరాల క్రితం మామిడి చెట్లను నాటారని నీరు రావడం లేదని రైతులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దీంతో వారు సప్లై ఛానల్ ను ఇరిగేషన్ ఏఈ మునిశేఖర్ పరిశీలించారు. అక్కడ సప్లై ఛానల్ ఆనవాలు కూడా లేకపోవడంతో సప్లై ఛానల్ గుర్తించాలని రెవెన్యూ అధికారులను కోరారు. అయితే ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన రెవిన్యూ అధికారులు కొందరు ఆక్రమదారుడికి తొత్తుగా మారిపోయారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి సప్లై ఛానల్ ను పునరుద్ధరణ చేసి ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



నిర్లక్ష్యం చేసిన ముగ్గురు రెవెన్యూ సిబ్బందికి మెమోలు: ఇంచార్జి తహసీల్దార్ జాతీయ రహదారి పక్కనే ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అవుతున్న బండకింద పల్లి వీఆర్వో సురేంద్ర వీఆర్ఏలు ఇర్ఫాన్ అలీ, లక్ష్మణ్ లకు మెమోలు ఇచ్చినట్లు ఇంచార్జి తహసీల్దార్ కిరణ్ కుమార్ మంగళవారం తెలిపారు. సప్లై ఛానల్ ఆక్రమణకు గురైందని ఇరిగేషన్ అధికారులు మాకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదన్నారు. వెంటనే ఆక్రమణదారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని తెలియజేశారు.

# రెవెన్యూ సమస్యలపై జాతీయ పోర్టల్ అవసరం – ఎంపీ గురుమూర్తి

**– ప్రస్తుతం ప్రభుత్వం వద్ద అలాంటి ప్రతిపాదన లేదంటున్న కేంద్రం**



**తిరుపతి, రెవెన్యూ మేజర్‌న్యూస్:** రెవెన్యూ, భూ సంబంధిత సమస్యలపై దేశవ్యాప్తంగా ప్రజలం దరికీ ఒకే విధమైన, పారదర్శకమైన, కాలపరి మితితో కూడిన పరిష్కారం అందించేందుకు జాతీయ రెవెన్యూ ఫిర్యాదుల పరిష్కార పోర్టల్ ఏర్పాటు చేయాలనే అంశాన్ని తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి మంగళవారం పార్లమెంట్‌లో లేవనెత్తారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భూ వివాదాలు, భూ రికార్డుల లోపాలు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని, దీని వల్ల సమయం, ధనం తీవ్రంగా నష్టపోతున్నాయని ఆయన ప్రశ్నలో పేర్కొన్నారు. రాష్ట్రాల భూ రికార్డులతో అనుసంధానం చేసి, ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించి, నిర్దిష్ట గడువులో పరిష్కరించే వ్యవస్థ అవసరమని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అయితే ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. చంద్రశేఖర్ పెమ్మసాని ఇలాంటి జాతీయ పోర్టల్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. దీంతో దేశవ్యాప్తంగా రెవెన్యూ, భూ సంబంధిత సమస్యలపై కేంద్ర స్థాయిలో సమగ్ర పరిష్కార వ్యవస్థ లేకపోవడం దురదృష్టకరమని ఎంపీ మద్దిల గురుమూర్తి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులోనైనా ప్రజలకు న్యాయం అందించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పునఃపరిశీలించాలని ఆయన కోరారు.

# విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం పీ.వీ.కే.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు పిల్లలకు సైబర్ సెక్యూరిటీ సైబర్ మోసాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఇంటర్నెట్‌ను సురక్షితంగా, బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి రెండో మంగళవారం 'సేఫర్ ఇంటర్నెట్ డే'ను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రధానంగా పిల్లలు, యువత ఆన్‌లైన్‌లో ఎదుర్కొనే సవాళ్లు, భద్రతా అంశాలపై అవగాహన పెంపొందించడమే ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఇంటర్నెట్ వినియోగంలో ఉద్భవిస్తున్న కొత్త సమస్యలు, ప్రస్తుత ఆందోళనలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కూడా 'సేఫర్ ఇంటర్నెట్ డే' ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి ఎన్. వెంకటేశ్వరరావు జిల్లా ఐటీ మేనేజర్ కె. రమేష్ పాల్గొని, సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పి వి కే ఎన్ కళాశాల ప్రిన్సిపల్ జీవనజ్యోతి ఉపాధ్యాయులు కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**పలమనేరు మేజర్ న్యూస్:** పట్టణంలోని గంట వూరు ఉన్న శ్రీ తిరుపతి గంగమ్మ దేవస్థానంలో శ్రీ తిరుపతి గంగమ్మ దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ ఆర్ మురుగన్ ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ప్రతి సోమవారం గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి పౌర్ణమి రోజు కూడా గంగమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులకు కోరిన కోర్కెలు నెరవేరతాయని నమ్మకం విశ్వాసం ప్రజల్లో ఉన్నది. ఆలయ చైర్మన్ ఆర్ మురుగన్ ఆధ్వర్యంలో ఇప్పటికే గంగమ్మ ఆలయంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతుంటారు.

# లబ్ధి కోసం కళాశాల వద్ద ధర్నా

**– విద్యార్థిని అడ్డంపెట్టుకుని నిరాధార ఆరోపణలు తగదు**




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కావాలని కొందరు తమ రాజకీయ లబ్ధి కోసం ప్రవీణ్ పారామెడికల్ కళాశాల ఎదుట ధర్నా చేపట్టడం హాస్యాస్పదమని విద్యార్థి సంఘాల నేతలు అన్నారు. బాలాజీ నర్సింగ్ కళాశాల ఎదుట కొన్ని రాజకీయ పార్టీలు మంగళవారం ధర్నా చేయడం విద్యార్థులలో తీవ్ర భయాందోళనలు గురయ్యారని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తెలియజేశారు. కళాశాల లో ఓ విద్యార్థిని ఇటీవల ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆవేదన చెందారు. చనిపోయిన విద్యార్థినిని అడ్డం పెట్టుకొని కళాశాల ఎదుట ధర్నా నిర్వహించడం హాస్యాస్పదమని వెల్లడించారు. మేము చదివే కళాశాల గురించి దుష్ప్రచారాలు ఆపాలని పేర్కొన్నారు. కళాశాల ప్రాంగణంలోని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తించిన వారిపై జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల చైర్మన్ వై.ప్రవీణ్ పై వస్తున్న ఆరోపణలు నిజం కాదని వెల్లడించారు. ఏదయినా సంఘటన జరిగివుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవలె తప్ప మహిళా విద్యార్థినిలు చదివే ప్రదేశంలో ధర్నా చేసి భయభ్రాంతులకు గురి చేయడం బాధాకరమన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

# పదిలో 100 శాతం ఫలితాలే లక్ష్యం

**– జిల్లాలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ**
**– వంద రోజులు యాక్షన్ ప్లాన్ ను విద్యాశాఖ వ్యూహంతో పటిష్టంగా అమలు**
**– జిల్లా వ్యాప్తంగా వసతి కేంద్రాలలో 351 మందిపై ప్రత్యేక దృష్టి**
**– 35 రోజులు పాటు రెసిడెన్షియల్, రిమీడియల్**
**– విద్యార్థులకు శిక్షణ : డిఇఓ కెవిఎన్ కుమార్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పదో తరగతిలో 100 శాతం ఫలితాల లక్ష్యంగా వందరోజుల యాక్షన్ ప్లాన్ పటిష్టంగా అమలు చేస్తున్నామని డీఈఓ కేవియన్ కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పదోతరగతి విద్యార్థులను లక్ష్యంగా ఎంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిదాత్మక 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు జిల్లా విద్యాశాఖ మరింత కఠినంగా కేంద్రీకృత వ్యూహంతో అమలు చేస్తున్నారు. పాఠశాలకు సక్రమంగా హాజరుకాని విద్యార్థులు, రోజువారీ పరీక్షల్లో వెనుకబడిన పిల్లలను గుర్తించి, నూరు శాతం ఫలితాలే లక్ష్యంగా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు హాస్టల్ కేంద్రాల ద్వారా చదువుపై పూర్తి దృష్టి పెట్టే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక ప్రణాళికను అమలు చేపట్టింది. ఈ క్రమంలో జిల్లాలోని ఎంపిక చేసిన హాస్టల్స్‌ను విద్యా కేంద్రాలుగా మార్చి, 10వ తరగతి వెనుకబడిన విద్యార్థులను అక్కడ చేర్పించి రెసిడెన్షియల్ కోచింగ్, రిమీడియల్ బోధన, నిరంతర పర్యవేక్షణతో ముందుకు తీసుకెళ్తున్నారు. ఇందుకోసం ఎర్రవారిపాలెం కేజీబీవీ బాలికల పాఠశాల, పుత్తూరు ఏపీ ఎస్ ఆర్ డబ్ల్యు బాలికల పాఠశాల జీకే పురం, గూడూరు ఏపీ డి ఆర్ డబ్ల్యు బాలికల కళాశాల, కేజీబీవీ కేవీపురం బాలికల, శ్రీకాళహస్తి ఏపీ టీ డబ్ల్యూ బాలికల వసతి కేంద్రాలుగా గుర్తించి వసతి ఏర్పాటు చేశారు. అలాగే శ్రీకాళహస్తి ఏపీ ఆర్ ఎస్ బాలురు కళాశాల, నాయుడుపేట ఏపీ ఆర్ఎస్ బాలురు కళాశాల, చెర్లోపల్లి జడ్పీ హైస్కూల్ ను ఎంపిక చేసి బాలురకు వసతి ఏర్పాటు చేశారు. ఈ వసుతి కేంద్రాలలో బాలురు 229 బాలికలు 122 మొత్తంగా 351 మంది వెనుకబడిన విద్యార్థులు ఇప్పటికే హాస్టల్ వసతుల్లోకి వచ్చి చదువుపై దృష్టి సారించారు. అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలు, ప్రత్యక్ష సమీక్షల ప్రభావంతో రాబోయే రోజుల్లో హాస్టల్స్‌లో చేరే 10వ తరగతి విద్యార్థుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశముందని జిల్లా విద్యాశాఖ స్పష్టం చేస్తోంది. పిల్లల భవిష్యత్తే ధ్యేయంగా, వెనుకబడిన విద్యార్థులకు అండగా నిలుస్తూ, తిరుపతి జిల్లా విద్యాశాఖ 100 డేస్ యాక్షన్ ప్లాన్‌ను ఒక విద్యా ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తోంది.



**: 35 రోజులు శిక్షణ వ్యూహ ప్రణాళిక**
**– డీఈఓ కేవియన్ కుమార్**

ప్రతి పాఠశాలలో వెనుకబడిన 10వ తరగతి విద్యార్థుల ఖచ్చితమైన గుర్తింపు, హాజరు తక్కువగా ఉన్న విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ, హాస్టల్ కేంద్రంగా రెసిడెన్షియల్ కోచింగ్ అమలు, సబ్జెక్ట్ వారీగా రిమీడియల్ తరగతులు, మోడల్ పరీక్షలు, రోజువారీ ప్రాక్టీస్, కౌన్సెలింగ్ ద్వారా పరీక్ష భయం తొలగించి ఆత్మవిశ్వాసం పెంపకం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో రోజువారీ మానిటరింగ్ వ్యవస్థ.

**పదో తరగతి విద్యార్థి జీవితంలో కీలక దశ :** వెనుకబడిన విద్యార్థిని పరీక్షల్లో వెనుక పడకూడదని సంకల్పంతో వందరోజుల ప్రణాళికను అమలు చేస్తున్నాం. జిల్లా కలెక్టర్ ప్రత్యేక సూచనలతో జిల్లా వ్యాప్తంగా పాఠశాలకు క్రమం గా రాని పిల్లలను గుర్తించి ప్రత్యేక హాస్టల్ కేంద్రాలను శిక్షణ అందిస్తూ ముందుకు తీసుకు వెళ్తున్నాం. జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే తమ లక్ష్యం కాదు బాధ్యత.



**: విద్యార్థుల ప్రతిభను వెలుగు తీయడమే లక్ష్యం**
**– శామ్యూల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్, కడప జిల్లా**

పదోతరగతి పరీక్షలలో వెనుకబడిన విద్యార్థులలో దాగిన ప్రతిభను వెలిగితేయడమే లక్ష్యంగా వందరోజుల యాక్షన్ ప్లాన్ పక్క ప్రణాళికతో అమలు చేస్తున్నాం. పదో తరగతిలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తీసుకొచ్చిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను విద్యాశాఖ సంస్కరణం. దీని ద్వారా వెనుకబడిన విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించి, వారి ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యం. రెసిడెన్షియల్ రెమిడీయల్ శిక్షణ. కేంద్రాలు కేవలం కోచింగ్ కేంద్రాలు కాదు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచే శిక్షణా వేదికలు. విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని అనుసరిస్తే పదో తరగతి ఫలితాల్లో స్పష్టమైన మార్పు తప్పక కనిపిస్తుంది. దీఈ కార్యక్రమం విజయవంతమైతే అది ఒక్క పరీక్ష ఫలితం కాదు, విద్యార్థి జీవితంలో ఒక మలుపు అవుతుంది.

# రక్తదాత మోటివేటర్ జలీల్ అహ్మద్ కు ఘన సన్మానం

**కోట,మేజర్ న్యూస్:** పట్టణంలో ఇటీవల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని కోట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక షాదీ మంజిల్ లో ఏర్పాటు చేయగా తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు జలీల్‌అహ్మద్ భాష తాను రక్త దానం చేయడమే కాక రక్తదాతలను తెలుగుదేశం నేతలను కార్యకర్తలు ప్రోత్సహించి రక్తదానం చేయించారు. ఈ శిబిరంలో దాదాపు 52 మంది జలీల్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణానికి చెందిన మెడిపల్స్ రక్తనిది కేంద్రానికి గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేయగా మంగళవారం రక్త నిధి కేంద్రం నిర్వాహకులు ఎం సురేష్, వంశిరెడ్డి, ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ లు జలీల్ అహ్మద్ ను దృశ్యాలువతో సత్కరించి మెమెంటో ను అందజేశారు. అనంతరం ఈ శిబిరంలో రక్తదానం చేసిన రక్త దాతలకు తెలుగుదేశం కార్యకర్తలకు మైనార్టీ సెల్ నాయకులు షేక్ జలీల్ అహ్మద్ చేతుల మీదుగా రక్తదాన సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.



# హంద్రీనీవా జలాలతో నిండిన పుంగమ్మచెరువుకు జల హారతి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞంలో భాగంగా హంద్రీనీవా జలాలతో మంగమ్మ చెరువును పూర్తిస్థాయిలో నింపడం జరిగింది . నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రైతులు, ఉమ్మడి కూటమి నాయకులు పెద్ద ఎత్తున పుంగమ్మ చెరువు మొరవా వద్దకు చేరుకుని, హంద్రీనీవా జలాలకు జల హారతి ఇచ్చి , ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు తాగు, సాగునీరు అందించడానికి చెరువులు నింపుతున్నారని అన్నారు. మొదటిసారిగా పుంగనూరుకు కృష్ణా జలాలు రావడంతో రైతులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మాధవరెడ్డి, పోలీస్ గిరి, సివిరెడ్డి, శ్రీకాంత్, గంగాధర్, మాజీ సర్పంచ్ రమణ, ఎస్సీ ఎస్టీ మోనిటరింగ్ కమిటీ ఉపాధ్యక్షులు రమణ, హరి, జనసేన నాయకులు పగడాల రమణ, చైతన్ రాయల్, పట్టణ అధ్యక్షులు నరేష్ ,పాములహరి, నందు, బిజెపి నాయకులు పట్టణ అధ్యక్షులు జగదీష్ రాజు పెద్దమఠం బాబు టీవీఎస్ ప్రసాద్ అరవపల్లి వెంకట్ రెడ్డి శంకర పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డి.నాగమణికి డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఏపీ డ్రగ్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ డి.నాగమణికి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె.అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె పద్మావతి మహిళా వర్సిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కు చెందిన ప్రొఫెసర్ వై ఇందిరా ముజీబ్ మార్గదర్శకత్వంలో “డిజైన్, ఫ్యాబ్రికేషన్ అండ్ ఇవాల్యుయేషన్ ఆఫ్ బక్కల్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ ఆఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్ ”అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. ఇందుకుగాను ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వెల్లడించారు. డి.నాగమణికి డాక్టరేట్ రావడం పట్ల డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## తిరుమల లడ్డూ అసత్య ఆరోపణలపై నేడు విలేకరుల సమావేశం

**: తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం**



**తడ, మేజర్ న్యూస్:** తిరుమల లడ్డూలో కల్తీనెయ్యి విషయంపై కుటమి ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాల పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు మరియు నియోజకవర్గం పరిశీలకులు కిలివేటి సంజీవయ్య పిలుపు మేరకు తడ మండలం అధ్యక్షులు మరియు తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం ఆధ్వర్యంలో నేడు తడ పున్నమి రెస్టారెంట్ నందు విలేకరుల సమావేశం నిర్వహించనున్నారు. కావున మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నాయకులు, ,అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా సైనికులు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తడ సర్పంచ్, మండల అధ్యక్షుడు కెలవి ఆర్ముగం కోరారు.

## అండర్ 17 బాలికల 43 కిలోల విభాగంలో స్టేట్ గోల్డ్ సాధించిన ముని ఉష



**సూళ్లూరుపేట 'మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల మొదటి బైపిసి చదువుతున్న జడ ముని ఉష తండ్రి జడ రత్నయ్య అను బాలిక ఈనెల 6 ' 7 తేదిలలో చిత్తూర్ డీఎస్సీ స్టేడియంలో జరిగిన ఏపీ కుస్తీ అసోసియేషన్ అండర్ 17 బాలికల 43 కేజీల విభాగంలో స్టేట్ గోల్డ్ సంపాదించి నేషనల్ కి సెలెక్ట్ అవడం జరిగింది. దీంతో ప్రత్యేకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలను విద్యార్థులను కోచ్ ఉదయ కుమార్, యొక్క ప్రత్యేక తర్ఫీదు తో పిటి మేడం బి సుధ 'చొరవతో ప్రిన్సిపాల్ కే రేచల వాణి సహాయ సహకారాలతో తమవంతుగా పిల్లలను తీర్చిదిద్ది నేషనల్ కు సెలెక్ట్ అవడం తమకెంతో గర్వకారణంగా ఉందని తెలియజేశారు.

## ఎటకేలకు పరీక్షల షెడ్యూల్ విడుదల

**-26 నుంచి ఎస్వీయూ పరిధిలో ఇయర్లీ ప్యాటర్న్ పరీక్షలు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇయర్లీ ప్యాటర్న్ పరీక్షల షెడ్యూల్ కోసం ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న విద్యార్థులకు ఎస్వీయూ ఎట్టకేలకు తీపికబురు అందించింది. ఎస్వీయూ పరిధిలో ఇయర్లీ ప్యాటెర్న్ ద్వారా అన్ని రకాల కోర్సులలో యూజీ పూర్తి చేసి సబ్జెక్టులలో తప్పిన విద్యార్థులకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించేందుకు షెడ్యూలు విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజామాణ్యికం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని, ఇప్పటికే పరీక్ష ఫీజులను చెల్లించిన విద్యార్థులు ఈ మేరకు సన్నద్ధం కావాలని సూచించారు. అభ్యర్థులు హాల్ టికెట్లకోసం ఏదేని ఐడీ ప్రూఫ్, ఆధార్ కార్డు ఒరిజినల్తో ఎస్వీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈనెల 20 నుంచి హాల్ టికెట్లు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## రిపబ్లిక్డా క్యాంప్ ప్రతిభ చూపిన క్యాడెట్స్‌కు సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఢిల్లీ వేదికగా గత నెల 28వ తేదీన జరిగిన రిపబ్లిక్డే క్యాంప్ – 2026లో ప్రతిభ చూపి ప్రతిష్టాత్మక మెడల్స్ సాధించిన ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ఎన్సీసీ విద్యార్థులకు ఘన స్వాగతం లభించింది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ వేణుగోపాల్ రెడ్డి ప్రతిభ చూపిన విద్యార్థులను మంగళవారం కళాశాలలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మ రిపబ్లిక్ డే క్యాంప్ డ్రెసేజ్ విభాగంలో కళాశాలలో బీకాం థర్డ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి బి ఆనంద్ సిల్వర్ మెడల్ సాధించగా, టి త్రివేణి బ్రౌంజ్ మెడల్ సాధించారని తెలిపారు. జాతీయ స్థాయిలో కళాశాల పేరుప్రతిష్టలను ఇనుమడింపజేసిన విద్యార్థులు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఐ పరుషోత్తమనాయుడు, అధ్యాపకులు భీమన్న పాల్గొని విద్యార్థుల ప్రతిభ కళాశాలకు గర్వకారణమని కొనియాడారు.

## విద్యార్థులకు అభినందనలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీగోవింద రాజు స్వామి ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో అవార్డులు పొందారు. కే పవన్‌కుమార్, కే సురేఖ వాణి, ఏ మేఘనాథం, ఎన్ శశికళ, లీలాసాగర్, టి విమల ఎం లహరి 6 మంది విద్యార్థులు వీసీ నుంచి అవార్డులు అందుకున్నారు. ఈ మెరకు మంగళవారం అవార్డులు సాధించిన ఎస్ జి ఎస్ కళాశాల విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ బి సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం మాదన్న, అధ్యాపకులు డాక్టర్ జె కొండలరావు, ఈ విజయభాస్కర్, డా.ఎస్ వసంతకుమారి, డాక్టర్ పి శివశంకర్, డాక్టర్ కే కోటేశ్వరయ్య, పి చంద్రయ్య, బి సులోచన రాణి, ఎం ప్రదా ప్రియ సింగ్, డాక్టర్ జి మంజుల విద్యార్థులను అభినందించారు.

# బండ్ల గణేష్ సంకల్పయాత్ర విజయవంతం

**– అలిపిరి పాదాల వద్ద 507 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లింపు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** గత వైసిపి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులలో క్షేమంగా బయటికి రావాలని ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ ప్రజా సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ షాద్ నగర్ నుంచి ప్రారంభమైన ప్రజాసంకల్పయాత్ర 507 కిలోమీటర్లు పాదయాత్రగా నడుచుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ మేరకు మంగళవారం అలిపిరి పాదాల మండపం వద్ద కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం సోదరి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ ఆధ్వర్యంలో 507 కొబ్బరికాయలు కొట్టి శ్రీవారికి మొక్కులు చెల్లించుకుని ఆయనకి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్, డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ పాల్గొని మాట్లాడారు. తెలుగు ప్రజలందరి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేసే నాయకుడని, ప్రపంచవ్యాప్తంగా ఆయనను అభిమానించే వ్యక్తులు ఉన్నారని తెలిపారు. ప్రాంతాలకు కుల మతాలకు అతీతంగా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులో సురక్షితంగా బయటికి రావాలని బండ్ల గణేష్ 23 రోజులపాటు 507 ఏడు కిలోమీటర్లు సంకల్పంతో యాత్ర పూర్తి చేశారని చెప్పారు. ఈ సందర్భంగా బండ్ల గణేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఎన్ శేషాద్రి నాయుడు, పత్తిపాటి వివేక్, సుధాకర్ నాయుడు, సంతోష్ నాయుడు, ఆర్కే నాయుడు, వెంకటేష్ నాయుడు, రాఘవేంద్ర అశోక్ చౌదరి, పాల్గొన్నారు.

## కుష్టురహిత గ్రామాలే లక్ష్యంలి : డాక్టర్ సంధ్య



**గుడిపాల, మేజర్ న్యూస్:** కుష్టు వ్యాధిపై ఉన్న అపోహలు, భయాలను పూర్తిగా తొలగించి గ్రామాలను కుష్టురహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాపసముద్రం గ్రామంలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ వీధుల్లో అవగాహన ర్యాలీ చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. సంధ్య మాట్లాడుతూ, మైక్రోబ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా కారణంగా కుష్టు వ్యాధి వస్తుందని, అయితే సమయానికి గుర్తించి పూర్తిస్థాయిలో చికిత్స తీసుకుంటే ఈ వ్యాధి శాశ్వతంగా నయం అవుతుందని స్పష్టం చేశారు. చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, పొడలు, నరాల్లో స్పందన తగ్గడం వంటి లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు హెచ్చరించారు. కుష్టు వ్యాధి బాధితులపై వివక్ష చూపడం తగదని, ఇది శాపం కాదు--చికిత్సతో పూర్తిగా నయమయ్యే వ్యాధి అని డా. సంధ్య అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందులు, సేవలను వినియోగించుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని పిలుపునిచ్చారు. కుష్టురహిత గ్రామాల సాధనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సూర్యనారాయణ, ఎంఎల్‌హెచ్‌పీ కవిత, ఏఎన్ఎం రుక్మని, ఆశా కార్యకర్తలు ప్రభావతి, బుజ్జమ్మ తదితరులు పాల్గొని గ్రామ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.

## ఏపీఎంఎస్ పాఠశాల తనిఖీ



**తడ, మేజర్ న్యూస్:** మండలంలోని ఏపీఎంఎస్ పాఠశాల తనిఖీ నందు మంగళవారం తడ మండల విద్యాశాఖ అధికారి 2 మల్లికార్జున రావు విద్యార్థుల మధ్యాహ్నం భోజనం తయారీ సమయంలో సర్ప్రైజ్ విసిట్ గా వెళ్లడం జరిగింది. వంట తయారీ చేసే సిబ్బందిని భోజనం తయారీలో వాడేటువంటి వస్తువుల వివరాలు అడిగి తెలుసుకోవడం, వాటిని పరిశీలించడం జరిగింది. తయారీ సమయంలో పాటించవలసిన పరిశుభ్ర త విధానాలు గురించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా డెలివరీ చేసుకున్నటువంటి బియ్యం యొక్క పరిమాణం వెయిట్ వేసి పరిశీలించడం, గుడ్లు పరిమాణం వాటిని కూడా వెయిట్ వేసి చూడడం జరిగింది. ఈరోజు మెనూలో చేసిన చింతపండు పులిహోర లో కలపాల్సిన పదార్ధములు తగిన మోతాదులో కలపాలని వంట వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.రెండు రోజుల్లో మరల విజిట్ ఉంటుందని తగిన మోతాదులో మెనూ సంబంధించిన పదార్ధములు తప్పక తగిన మోతాదులో కలపాలని రుచికరంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా వేరుశనగ చిక్కిల ఎక్స్పైర్ తేదీ ని కూడ పరిశీలించడమైనది.

యువకుడు ఆత్మహత్య తల్లిద్రండ్రుల ఆవేదన

## పునర్విక‌శ్రీ ప్రాణరక్షణకు సైకిల్ యాత్ర



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్ :** జన్యు సంబంధిత వెన్నుముక కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్న 9 నెలల చిన్నారి పునర్విక శ్రీకి పునర్జన్మ కల్పించాలనే సంకల్పంతో కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణానికి చెందిన శ్రీను సైకిల్ యాత్ర చేపట్టాడు. కర్నూలు జిల్లా వెల్దుర్తి పట్టణానికి చెందిన పునర్విక శ్రీ చికిత్సకు రూ.16 కోట్ల విలువైన జోల్డెనస్మా ఇంజక్షన్ అవసరమని వైద్యులు సూచించారు. మీడియా ద్వారా తెలుసుకున్న శ్రీను, పేద తల్లిదండ్రులకు తన వంతు సహాయ సహకారం అందించాలనే ఉద్దేశంతో కాకినాడ నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించి వెల్దుర్తి చేరుకొని అక్కడి నుండి 15వ రోజు రొంపిచెర్ల మండలానికి చేరుకున్నాడు. కాకినాడ నుంచి చెన్నై వరకు ఈ సైకిల్ యాత్ర సాగిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాకినాడ నుంచి సైకిల్ యాత్రగా బయలుదేరిన శ్రీను రొంపిచెర్ల కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రొంపిచెర్ల దుకాణదారులు, మెడికల్ షాప్ వారు, బట్టల దుకాణ యజమానులు, స్థానికులు తమ వంతు సహాయ సహకారాలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

## కుప్పం పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**– కుప్పం డంపింగ్ యార్డ్‌కు క్లీనింగ్ మిషన్**

**– మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**

**కుప్పం,మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్ శుభ్రత పనుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధునిక క్లీనింగ్ మిషన్ కుప్పానికి చేరుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మిషన్ ద్వారా డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తను శాస్త్రీయంగా శుభ్రపరిచే పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఆయన వెల్లడించారు. డంపింగ్ యార్డ్ ప్రాంతంలో నెలకొన్న అపరిశుభ్రత, దుర్వాసన, ప్రజారోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే క్లీనింగ్ మిషన్‌ను కుప్పంకు చేరుకున్నట్టు తెలిపారు. ఈ మిషన్ ద్వారా చెత్తను వేరు చేయడం, శుభ్రతను మెరుగుపరచడం, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం సాధ్యమవుతుందని, డంపింగ్ యార్డ్ శుభ్రత పనులు ప్రారంభమైన అనంతరం స్థానిక ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు.



## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ ప్రాక్టికల్స్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా 10 రోజుల పాటు జరిగిన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాల విద్యార్థులకు 90 పరీక్షా కేంద్రాలల్లో నిర్వహించిన ప్రయోగ పరీక్షలకు వరకు 95శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు ఆర్ఐఓ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తం ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా ముగిశాయని పేర్కొన్నారు. అలాగే మంగళవారం జరిగిన రెండు సెషన్ల ప్రాక్టికల్స్ పరీక్షలకు 1901 మంది హాజరుకావాల్సి ఉండగా 1884 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఇంటర్ ప్రధాన పబ్లిక్ పరీక్షలు ఈనెల 23వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలియజేశారు.

## న్యాయం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి

**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** ప్రేమ వ్యవహారంలో ఓ యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కానూరు గ్రామంలో చోటుచేసికుంది.వివరాల్లోకి వెళితే మండలంలోని కానూరు గ్రామానికి చెందిన బత్తుల చందు (24) అదే గ్రామానికి చెందిన అమ్మాయితో ప్రేమలో పడ్డాడు.అమ్మాయి కుటుంబ సభ్యులు ఆరు మంది మూకమ్మడిగా చందు పై దాడి చేసి మందలించడంతో మనస్తాపానికి గురైన బత్తుల చందు పురుగు మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు.గత కొద్ది రోజులు గా చికిత్స పొందుతూ చందు మరణించడంతో తల్లితండ్రులు కన్నీరు మున్నీరు అయ్యారు.తమ కుమారుడి మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని పోలిస్ వారికీ విజ్ఞప్తి చేశారు.వివరాలు శేఖరించిన పోలిస్ సిబ్బంది పూర్తి వివరాలు విచారణలో వెల్లడి కానున్నాయి.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**– ఏ.పీ. ఎన్. జి. జి .ఓ అధ్యక్షులు కె వి రాఘవులు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12 వ తేదీన సార్వత్రిక సమ్మె కార్యక్రమానికి ఏ.పీ. ఎన్. జి. జి .ఓ . సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వర్చువల్ కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూచించారు.వారు సూచనల మేరకు 12 వ తేదీన లంచ్ అవర్ లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్ల, కార్యవర్గ సభ్యులు మహిళ కార్యవర్గ సభ్యులు అందరూ తప్పనిసరిగా ఎక్కువ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓ ప్రకటన లో తెలిపారు.

## విశిష్ట పురస్కారం అందుకున్న తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి



**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి విశిష్ట పురస్కారం అందుకున్నారు. మంగళవారం మంగళగిరిలో విట్ ఏపీ యూనివర్సిటీలో నిర్వహించిన బాండెడ్ లేబర్ సిస్టం (అబాలిషన్) యాక్ట్ అమల్లోకి వచ్చి నేటితో 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక సదస్సుకు హాజరయ్యారు. అందుకు రేణిగుంట మండలంలోని పలు కుటుంబాలకు వెట్టి చాకిరీ నుండి విముక్తి కల్పించి వారిని రక్షించడంలో తాసిల్దార్ చూపిన చొరవకు సంస్థ నిర్వాహకులు అవార్డుతో ఘనంగా సత్కరించారు.

## నాయుడుపేట టీడీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రఫీకి ఘన సత్కారం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన 786 రఫీ కి పట్టణంలోని ముస్లిం పెద్దలు, హాజీలు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం రఫీ ని మర్యాద పూర్వకంగా కలిసిన నాయుడుపేటలోని అన్ని మసీదుల హాజీలు, పెద్దలు మరియు ముతవల్లిలు ఆయనను శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేశారు.రఫీ పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మక్కా మసీదు హాజీ రహంతుల్లా, సుభాన్ భాషా,రషీద్ ,నిజాం భాష , వీరితో పాటు పలువురు ముస్లిం మైనారిటీ పెద్దలు, ఇతర ప్రముఖులు రఫీ కి తమ మద్దతును తెలియజేస్తూ శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ అందరినీ కలుపుకుని పట్టణ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం సీజ్



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని చంద్రగిరి పోలీసులు వాహనంతో సహా సీజ్ చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణానికి చెందిన కిషోర్ అనే వ్యక్తి నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ముల్బాగల్ కి చెందిన లక్ష్మీపతి అక్రమంగా తరలిస్తున్న నేపథ్యంలో సమాచారం అందుకున్న పోలీసులు మంగళవారం రెవెన్యూ అధికారులు కలిసి పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి తొండవాడ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తూ, పాలవ్యాన్లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంతో పాటు పాల వ్యాన్ చేసిన పోలీసులు పాల్వెంట్ డ్రైవర్ న అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ వివరాలను మీడియాకు సీఐ సురేష్ కుమార్ వెల్లడించారు.

.

# చంద్రబాబు ఆరోగ్యం కోసం బండ్ల గణేష్ పాదయాత్ర

**– అలిపిరికి చేరుకున్న సినీ నిర్మాత బండ్ల గణేష్**

**– సంఘీభావం తెలిపిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమంగా అరెస్టు చేసిన ఘటన పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆయన ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తూ ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, హైదరాబాద్ నుండి తిరుమల వరకు సుమారు 500 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి శ్రీ కలియుగ దైవం వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటానని బండ్ల గణేష్ మొక్కుకున్నారు.ఆ మొక్కును నెరవేర్చుకునే క్రమంలో చేపట్టిన ఈ పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసి నేడు తిరుపతి లోని అలిపిరి వద్దకు ఆయన చేరుకున్నారు.ఈ సందర్భంగా బండ్ల గణేష్‌ను ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రత్యేకంగా కలుసుకుని సంఘీభావం తెలియజేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధికి మొక్కు తీర్చుకునేందుకు బండ్ల గణేష్ చేసిన ఈ పాదయాత్ర, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్ల ఆయనకున్న అపారమైన అభిమానానికి, నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజలకు మంచి పాలన అందాలనే సంకల్పంతో చేసిన ఈ పాదయాత్ర ప్రజల్లోనూ విశేష స్పందనను రాబట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మరింత కాలం సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించినట్లు చెప్పారు.

## తుడా లేఔట్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలంలోని మేనకూరు పంచాయతీలో గల చలివేంద్ర గ్రామం వద్ద ఏర్పాటు కానున్న తుడా లేఅవుట్ అభివృద్ధికి ఈనెల 14వ తేదీలోపు ప్రణాళికలు సిద్ధం చేసి పంపాలని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, జాయింట్ కలెక్టర్ తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ ఎన్ మౌర్య లతో కలసి చలివేంద్ర గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న లేఅవుట్ స్థలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మేనకూరు, గ్రద్ద గుంట తిమ్మాజీ కండ్రిగ పంచాయతీలకు సంబంధించిన 100 ఎకరాల్లో తుడా లేఅవుట్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మేనకూరు ప్రాంతంలో తుడా లేఅవుట్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. లేఅవుట్ కు అవసరమైన భూసేకరణ పనుల ప్రణాళికను సిద్ధం చేసి తమకు అందజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.వారి వెంట నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్,పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ,తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థసారథి,నెలవల రాజేష్,కట్టా వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇద్దరు ట్రాన్స్ఫార్మర్ దొంగలు అరెస్ట్

**– 40 వేల రూపాయల రాగు వైరు స్వాధీనం**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాత్రి వేళల్లో విద్యుత్ మోటార్లు ట్రాన్స్ఫర్ వైర్లు దొంగలిస్తున్న దొంగలపై చంద్రగిరి పోలీసులు నిగా ఉంచారు. వారి కదలికలను గుర్తించి ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి నుంచి 40 వేల రూపాయలు విలువ గల 36 కేజీల రాగి వైరు ను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించి మీడియాకు తెలిపారు. అరెస్టు చేసిన దొంగలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. అలాగే దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న రాగి వైర్లన కూడా మీడియా ముందు ప్రదర్శనగా ఉంచారు. తిరుపతి జిల్లా చంద్రగిరి పరిసర ప్రాంతాలలో రైతుల పొలాల వద్ద ఉన్న ట్రాన్స్ పార్మర్ల నుంచి విద్యుత్ రాగి వైర్లు చోరీ చేస్తున్న ఇద్దరిని చంద్రగిరి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. చంద్రగిరి నూర్ జంక్షన్ సమీపంలో తిరుపతికి చెందిన మహమ్మద్ యూసఫ్, చంద్రగిరి మండలం అగరాలకు చెందిన షేక్ అబ్దుల్లా అనుమానాస్పదంగా కనబడడంతో పోలీసులు వారిని అదుపులో తీసుకొని విచారించారు. వారి వద్ద ఉన్న 30 కేజీల 40000 విలువ చేసి రాగి వైర్లను స్వాధీనం చేసుకున్నారు. వీరి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ వెల్లడించారు.



## త్వరలో కుప్పం ఉపాధి గనిగా మారబోతోంది

**–ఏపీఐఐసి డైరెక్టర్,మల్లానూరు ప్రేమకుమార్**




**కుప్పం, మేజర్‌న్యూస్:** అన్ని ప్రాంతాల నుండి కుప్పంకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాల కోసం,పనుల కోసం రావడం ఖాయం అంటూ... త్వరలో కుప్పం ఉపాధి గనిగా మారబోతోంది ఏపీఐఐసి డైరెక్టర్, మల్లా నూరు ప్రేమకుమార్ పేర్కొన్నారు. సోమవారం కుప్పం కడ కార్యాలయంలో నిర్వ హించిన పిఎంకెవివై స్కిల్ కోర్సెస్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్ పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగులు, యువత స్కిల్ కోర్సెస్ లో తమ పేర్లు ను నమోదు చేసుకోవాలని,మార్చి మొదటి వారం నుండి బ్యాచ్‌లగా విభజించి,యువత నైపుణ్యాన్ని పెంచేవిధంగా శిక్షణ ఇస్తారని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కుప్పంలో వస్తున్న వివిధ పరిశ్రమల ద్వారా విస్తృతమైన అవకాశాలు, ఉద్యోగాలు రాబోతున్నట్లు యువత సిద్ధంగా ఉండాలని,త్వరలో రిక్రూట్మెంట్‌లు మొదలుకాబోతుందని,సమయాన్ని వృథా కానీయకుండా వారి,వారి నైపుణ్యాన్ని పెంచుకోవాలని, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.అదే విధంగా ఇదివరకు కుప్పం నుండి ,ఉద్యోగాలు కోసం,వివిద పనుల కోసం ఇక్కడినుంచి బెంగళూరు,చెన్నై,ఇతర ప్రాంతాలకు వెళ్లే వారని,దగ్గరలో అన్ని ప్రాంతాల నుండి కుప్పంకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాల కోసం,పనుల కోసం రావడం ఖాయం అంటూ "కుప్పం ఉపాధి గని"గా మారబోతోందని మల్లానూరు ప్రేమకుమార్ తెలియజేశారు.

## విధులు నుంచి ఉపాధ్యాయుడు తొలగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లాలోని పెనగలూరు మండలం చక్రంపేట ప్రాథమిక పాఠశాలలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుడు పి తిరుపాల్ మద్యం సేవించి విధులకు 3,4వ తరగతి విద్యార్థుల పట్ల దురుసు ప్రవర్తన ఆరోపణలపై మండల విద్యాశాఖ అధికారి విచారణలో తేలింది. ప్రాథమిక విచారణ నివేదికనకు ఆధారంగా ఇలాంటి దుర్ఘటనకు కారణమైన సదరు ఉపాధ్యాయుడును క్రమశిక్షణ చర్యల్లో భాగంగా విధుల నుంచి తొలగిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రతి ఒక ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలను పాటించండి

**పెనుమూరు మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పెనుమూరు ఎస్సై శ్రీనివాసులు ఆటో డ్రైవర్లకు సూచించారు. మంగళవారం పెనుమూరు పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుమూరు బస్టాండ్ కూడలి వద్ద ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఆటో డ్రైవర్ తమ వాహనాల రికార్డులు, లైసెన్సు, మొదలగు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. అలాగే ప్రయాణికులకు సురక్షితంగా గమ్యాన్ని చేరే విధంగా వారి ప్రయాణానికి సహకరించాలన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రయాణించే ఆటోలు తగు జాగ్రత్తతో వాహనం నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ లోడ్ తో వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలకు చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా భక్తకన్నప్ప ధ్వజారోహణం





**పులకించిన భక్తి జనం**
**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల ,**
**ఈవో టి బాపిరెడ్డి, చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్** శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు శ్రీ కన్నప్ప ధ్వజారోహణం కార్యక్రమంలో స్వామి వారిని దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతం అని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. ఆ పరమశివుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా కోరారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మొదటి రోజు పక్కల ప్రాంతాల ప్రజలు భక్తి పరవశంతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి సభ్యులు, దేవస్థానం అధికారులు, భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.







# భక్తులతో మమేకమైన టీటీడీ చైర్మన్

- టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలు సేకరణ
- శ్రీవారి సేవకులతో కలిసి అన్న ప్రసాదాలను వడ్డించిన చైర్మన్
- సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయని చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపిన భక్తులు

**తిరుమల, మేజర్ న్యూస్:** టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులతో మమేకమై టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై స్వయంగా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం ఆయన తిరుమలలోని సుదర్శన్ సత్రాన్ని తనిఖీ చేసి గదుల్లో వాటర్ లీకేజీని అరికట్టాలని ఆదేశించారు. ఈ భవనాన్ని ఆధునీకరణ లేదా పునర్నిర్మాణం చేసే విధంగా అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. సుదర్శన్ సత్రం వద్ద ఉన్న ఫుడ్ కౌంటర్ లో శ్రీవారి సేవకులతో కలిసి భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. అన్న ప్రసాదాల రుచి, నాణ్యత గురించి ఏవిధంగా ఉందని అడగ్గా భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన భక్తులతో కలిసి పక్కనే ఉన్న టీ దుకాణంలో టీ సేవించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు సోమన్నారాయణ, భాస్కర్, వీజీవో సురేంద్ర, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింహ వాహనంపై యోగనరసింహుడిగా కల్యాణ వేంకన్న


– గోవింద నామ స్మరణలతో మారుమ్రోగిన మంగాపురం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన మంగళవారం ఉదయం అనంతతేజోమూర్తి అయిన శ్రీనివాసుడు యోగనరసింహుడి అలంకారంలో సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. వాహనం ముందు వృషభాలు, గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**సింహ వాహనం – ధైర్య సిద్ధి**

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి మూడో రోజు ఉదయం దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహ వాహనాన్ని అధిరోహించారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. సింహ రూప దర్శనంతో పైన పేర్కొన్న శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి విజయ స్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనోత్సవం ద్వారా శ్రీవారు చెబుతున్నారు. వాహన సేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, విజివో గిరిధర్, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, కంకణ భట్టార్ బాలాజి రంగాచార్యులు, అర్చకులు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





ముత్యపుపందిరి వాహనంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి

శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన మంగళవారం రాత్రి అనంత తేజోమూర్తి అయిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు కాళీయ మర్ధనుడి అలంకారంలో ముత్యపుపందిరి వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటలకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. నిత్య అలంకార ప్రియుడైన శ్రీవారు ఒక్కొక్కరోజు ఒక్కొక్క వస్త్రాభరణ అలంకారంలో దేదీప్యమానంగా వెలిగిపోతుంటాడు. ప్రత్యేకంగా మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగించే ముత్యపుపందిరిపై భక్తులను చల్లగా ఆశీర్వదిస్తాడు. జ్యోతిషశాస్త్రం చంద్రునికి ప్రతీకగా ముత్యాలను ప్రశంసిస్తోంది. సముద్రం మనకు ప్రసాదించిన మేలివస్తువులలో ముత్యం ఒకటి. చల్లని ముత్యాల కింద నిలిచిన శ్రీనివాసుని దర్శనం తాపత్రయాలను పోగొట్టి, భక్తుల జీవితాలకు చల్లదనాన్ని సమకూరుస్తుందనడంలో సందేహం లేదు. ఈ వాహన సేవలో భక్తులు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్థానికులు పాల్గొన్నారు.





**సింహ వాహనసేవలో ఆకట్టుకున్న చండ మేళం**

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం సింహ వాహనసేవలో చండ మేళం, కోలాటాల కళా ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనలు ఏర్పాటుచేశారు.

**చండమేళం**

కర్ణాటక రాష్ట్రం ఉడిపికి చెందిన స్వామి కొరగజ కళా సమితి శ్రీ శ్రీకర్ బృందం చండమేళం (కేరళ డ్రమ్స్) వాయిస్తున్నారు. కేరళ డ్రమ్స్ బృందంలో మొత్తం 10 మంది కళాకారులు ఉన్నారు. వీరు డ్రమ్స్, తాళాలు లయబద్ధంగా వాయిస్తూ అందుకు అనుగుణంగా అడుగులు వేస్తూ నృత్యం చేస్తారు. వీరు గత 8 సంవత్సరాలుగా టీటీడీ అనుబంధ ఆలయాలలో జరిగే బ్రహ్మోత్సవాలలో పాల్గొంటున్నారు.

**కోలాటాల ప్రదర్శనలు**

అదేవిధంగా, తెలంగాణ రాష్ట్రం సూర్యపేటకు చెందిన హరే శ్రీనివాస కోలాట భజన బృందంలోని 16 మంది, పశ్చిమ గోదావరి జిల్లా క్రిష్ణయ్యపాళ్యంకు చెందిన శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ ప్రసన్న వేంకటేశ్వర శ్రీ సత్యక్రిష్ణ భజన మండలికి చెందిన 100 మంది, తాడేపల్లి గూడెంకు చెందిన 15 మంది, తిరుపతికి చెందిన కళా బృందాలు కోలాటం నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



# టీటీడీకి రూ.కోటి విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** హైదరాబాద్ కు చెందిన గుత్తా హర్షసాయి చౌదరి మంగళవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## ప్రతిభ అవార్డుకు ఎన్నికైన కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** 2025-26 వ సంవత్సరానికి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఎంపిక చేసిన ప్రతిభ అవార్డుకు కుప్పం డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్దిని,విద్యార్థులు పి. రేవంత్ కుమార్,ఎస్. చరణ్, ఎం.డి. అజిజున్నీస లు ఎంపికైనట్లు కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువుతో పాటు క్రీడా, సంస్కృతిక రంగాలలోను ప్రతిభ రాణిస్తున్నారని తెలుపుతూ వారిని ప్రశంసించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు వివిధ అవకాశాలను అందిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ సబ్ జూనియర్ జట్ల ఎంపిక పోటీలు



**కుప్పం, మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం రామకుప్పం పాఠశాల నందు ఫిబ్రవరి 12 గురువారం మధ్యాహ్నం 2:00 గంటలకు చిత్తూరుజిల్లా సబ్ జూనియర్ బాల బాలికల షూటింగ్ బాల్ జిల్లా జట్ల ఎంపిక జరుగునని చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ ఛైర్మెన్ మహేష్ , ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ రజిని కుమార్ తెలిపారు.ఈ ఎంపికకు వచ్చు క్రీడాకారులు 01-04-2010 తర్వాత జన్మించిన క్రీడాకారులు సబ్- జూనియర్ పోటీలకు అర్హులు అని వారి వెంట ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకురావాలని చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్ తెలిపారు. ఎంపికైన చిత్తూరు జిల్లా బాల బాలికల జట్లు పల్నాడు ఫిబ్రవరి 14ఽ15 న జరుగు 9 వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటుందని తెలిపారు. వివరాలకు 9618330565, 6301831236 నెంబర్ నందు సంప్రదించాలని కోరారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని కలిసిన విజయ్ కుమార్ నాయుడు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణాభి వృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి ఓజిలి టిడిపి మాజీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు మంగళవారం నాయుడుపేట పట్టణంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి నాయుడుపేట పర్యటనలో ఉన్న చైర్మన్‌ను కలిసి ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని కలిసిన నూతన టిడిపి మండల అధ్యక్షులు వెంకటసుబ్బయ్య యాదవ్

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి ని ఓజిలి నూతన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుపాడి వెంకటసుబ్బాయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. నాయుడుపేట పర్యటనలో ఉన్న చైర్మన్‌ను కలిసి, ఆయనకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఓజిలి మండల టిడిపి అధ్యక్షునిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటసుబ్బయ్య యాదవ్‌ను తుడా చైర్మన్ ఈ సందర్భంగా అభినందించారు.మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై ఆయన తెలియజేశారు.





# శ్రీవారి ప్రసాదంపై విషప్రచారం తగదు

### – ఓజిలి వైయస్సార్సీపీ కన్వీనర్ హరినాధ్ రెడ్డి మండిపాటు



**ఓజిలి,మేజర్ న్యూస్:**

పవిత్రమైన తిరుమల తిరుపతి శ్రీవారి ప్రసాదం విషయంలో కూటమి నాయకులు చేస్తున్న విషప్రచారం ఏమాత్రం తగదని, ఇది భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఓజిలి మండల వైయస్సార్సీపీ కన్వీనర్ పాదర్తి హరినాధ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఓజిలి లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

రాజకీయ ప్రయోజనాల కోసం పవిత్రమైన తిరుమలను, స్వామివారి ప్రసాదాన్ని వివాదాల్లోకి లాగడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్న కూటమి నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ఉండి ఇలాంటి అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

లి-శ్రీవారి ప్రసాదంపై విషప్రచారం తగదు: రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డిలి

తిరుమల తిరుపతి శ్రీవారి ప్రసాదం విషయంలో కూటమి నాయకులు చేస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి మండిపడ్డారు.గత ఐదేళ్లుగా తిరుమల పవిత్రతను కాపాడటంలో తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, అయితే ఓర్వలేని కూటమి నాయకులు ఇప్పుడు పవిత్రమైన ప్రసాదంపై విషప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భగవంతుడిని కూడా రాజకీయాల్లోకి లాగడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.

లి-శ్రీవారి ప్రసాదంపై విషప్రచారం తగదు: వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడులి

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో కూటమి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ఓజిలి మండల వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు తీవ్రంగా ఖండించారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల ఆరాధ్య దైవమైన వేంకటేశ్వర స్వామి ప్రసాదంపై రాజకీయ లబ్ధి కోసం అభాండాలు వేయడం క్షమించరాని నేరమని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ, పవిత్రమైన తిరుమల ప్రతిష్టను గంగలో కలిపేలా కూటమి నాయకులు ప్రవర్తిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

లి-కూటమి నాయకుల విషప్రచారాన్ని తిప్పికొడతాం: వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బరాజులి

తిరుమల శ్రీవారి ప్రసాదంపై కూటమి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బరాజు మరియు ఓజిలి స్పష్టం చేశారు.రాజకీయ లబ్ధి కోసం పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదంపై విషప్రచారం చేయడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. భక్తుల విశ్వాసాలతో ఆడుకోవడం కూటమి నాయకులకు తగదని, ఇలాంటి ప్రచారాల ద్వారా ప్రభుత్వంపై బురద చల్లాలని చూడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.

లి-శ్రీవారి ప్రసాదంపై అపవాదు వేయడం కూటమి నేతల కుట్ర: వైఎస్సార్సీపీ సీనియర్ నేత కొండూరు దామోదర్ రాజులి

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై కూటమి నాయకులు చేస్తున్న విషప్రచారం వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనమని వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కొండూరు దామోదర్ రాజు ధ్వజమెత్తారు.ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే శ్రీవారి ప్రసాదంపై రాజకీయ లబ్ధి కోసం అభాండాలు వేయడం దారుణమన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే కూటమి నేతలు ఇలాంటి సున్నితమైన అంశాలను వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రజలు కూటమిపాలను చూసి విసుక్కుంటున్నారని రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలవడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.

లి-శ్రీవారి ప్రసాదంపై విషప్రచారం కూటమి నేతల దిగజారుడు రాజకీయం:యువత అధ్యక్షుడు బట్ట పృథ్వీ కృష్ణ యాదవ్‌లి

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో కూటమి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలు వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని యువత అధ్యక్షుడు బట్ట పృథ్వీ కృష్ణ యాదవ్ మండిపడ్డారు.ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కూటమి నాయకులు పవిత్రమైన దేవాలయాన్ని, ప్రసాదాన్ని వివాదాల్లోకి లాగడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. దేవుడి ప్రసాదంపై విషప్రచారం చేస్తున్న వారికి భవిష్యత్తులో ప్రజలే గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.దేవుడి ప్రసాదంపై విషప్రచారం చేస్తున్న వారికి భవిష్యత్తులో ప్రజలే గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బరాజు,యువత అధ్యక్షుడు బట్ట పృధ్వి కుమార్ యాదవ్,వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు, కొండవల్లిపాడు సర్పంచ్ ప్రభాకర్ రాజు, మొక్కపాటి వెంకట ప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బెల్లం సుబ్బ నాయుడు, వైకాపా సీనియర్ నాయకులు కొండూరు దామోదర్ రాజు, జమ్మల రవి, దాసరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## రేపు వ్యవసాయ కళాశాలలో కిసాన్ మేళా

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సమగ్ర వ్యవసాయం అనే అంశంపై గురువారం కిసాన్ మేళాను వ్యవసాయ పరిశోధన స్థానం ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు యూనివర్శిటీ అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కిసాన్ మేళలో వ్యవసాయ, అనుబంధ రంగాల వివిధ నూతన సాంకేతిక అంశాలమైన ప్రసంగాలు, రైతులు, శాస్త్రవేత్తల ముఖాముఖీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా తిరుపతి, చిత్తూరుతో పాటు నెల్లూరు, అన్నమయ్య, కడప జిల్లాల నుంచి సైతం రైతులు, రైతు సంస్థలు, విద్యార్థులు మాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## 30 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**శాంతిపురం మేజర్ న్యూస్ :**



పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ ఇతర ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతూ.... ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సుమారు రూ 45 లక్షల రూపాయల చెక్కులను శాంతిపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది బాధితులకు తెలుగుదేశం పార్టీ నేతలు పంపిణీ చేశారు.మంగళవారం శాంతిపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది ఆరోగ్య సంరక్షణ ఇతర ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంజూరు కాబడిన చెక్కులను నాయకులు బాధిత వ్యక్తుల గ్రామాలకు వెళ్లి వారి ఇంటి వద్దనే సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు అనారోగ్యానికి గురై వైద్యానికి అధిక మొత్తం చెల్లించి ఇబ్బంది పడుతుండటాన్ని చూసి ఇంటికి పెద్ద దిక్కుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం సహాయ నిధి నుంచి నిధులు విడుదల చేస్తూ అందుకుంటున్నారని చెప్పారు. ప్రజల సేవలు ఎల్లప్పుడు ముందు ఉండే తెలుగుదేశం పార్టీని ఎల్లవేళలా ప్రజలు ఆదరణ చూపాలని ఎల్లప్పుడూ ఇదే ప్రభుత్వం కొనసాగేలా చేయాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో ఇలాంటి మంచి ప్రభుత్వం ఉంటే ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కష్టాలలో ఉన్న మమ్మలను ఆర్థికంగా ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారికి ఎల్లప్పుడు విధేయులుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్,నాయకులు విజయరామి రెడ్డి, ఆర్ఎస్ మని,పి వి నాగరాజు, చంద్ర,బసవరాజు, కుమార్, గోవిందరాజులు, మంజునాథ్,శివ, గిరిధర్, రామప్ప, గోపినాథ్, మురళి, రఘు,దిలీప్, రమేశ్ మరియు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# నాయుడుపేటను సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**
**సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ**

**నాయుడుపేట,మేజర్ న్యూస్** నాయుడుపేట పట్టణాన్ని మౌలిక వసతులతో తీర్చిదిద్ది, సుందర పట్టణంగా మార్చడమే ధ్యేయమని తుడా చైర్మన్ శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి, సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డా. నెలవల విజయశ్రీ .స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో వీరు విస్తృతంగా పర్యటించి, అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎమ్మెల్యే తుడా చైర్మన్ కలిసి రాజగోపాలపురం (7, 8 వార్డులు), తుమ్మూరు (25వ వార్డు), మరియు శ్రీనగర్ (6వ వార్డు) ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను పరిశీలించి, ఆధునీకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని 'చెత్త నుంచి సంపద' కేంద్రం సందర్శించి, పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా, తుడా నిధులతో నియోజకవర్గంలోని మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతి వార్డులోనూ ప్రజల కనీస అవసరాలు తీర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ పర్యటనలో మునిసిపల్ వైస్ చైర్మన్ రఫీ , యువ నాయకులు నెలవల రాజేష్,టిడిపి నేత పోట్లపూడి రాజేష్, తుడా సెక్రటరీ ఎన్.వి. శ్రీకాంత్ బాబు, భూసేకరణ అధికారి ఎస్. సుజన, సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రవీంద్రయ్య, ప్లానింగ్ ఆఫీసర్ పి. దేవి కుమారి, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ కె. వాసుదేవ నాయుడు, హార్టికల్చరిస్ట్ కె. మాలతి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## బంగారమ్మ ఆలయంలో చిన్నారికి తులాభారం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** శ్రీ బంగారు గంగమ్మ దేవస్థానంలో మొక్కు బడులో భాగంగా కార్వేటినగరం మండల బీసీ కా లనీ కాలనీ గ్రామానికి చెందిన మనీషా రూపేంద్ర దంపతులు చెల్లించుకున్నారు. మొక్కు బడు ల్లో భాగంగా మంగళవారం ఆలయ ఆవరణ లో చిన్నారికి తులాభారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీరి దంపతుల మొదటి బిడ్డ పేరు దేవాన్ క్షి మూడు సంవత్సరాలు పూర్తి కాబడింది. తులాభారంలో భాగంగా పది కేజీల అరటి పండ్లు దేవాంక్షి, రెండవ బిడ్డ వేదాంక్షి రెండు సంవత్సరం పూర్తి కాబడి 9 కేజి ల బెల్లం తూకముగా నిలిచారు. ఈ సందర్భంగా అలయంలో అర్చకులు , అర్చన, అభిషేకంతో పాటు ,చిన్నారుల పేరు పై పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొప్పెటి ప్రసాద్ , సుబ్రమణ్య స్వామి ఆలయ అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఎన్.టి.ఏ.తోనే ఉపాధ్యాయులకు న్యాయం

**సభ్యత్వంలో చిత్తూరు జిల్లా ద్వితీయ స్థానం**



**పలమనేరు మేజర్ న్యూస్** ఎ. పి.రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అజెండాగా పనిచేస్తున్నామని చిత్తూరు జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వి.జయప్రకాశ్ నాయుడు, ప్రధాన కార్యదర్శి చందనం రామయ్యలు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 8వ తేది వైజాగ్ నందు జరిగిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ తృతీయ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యల పట్ల వెంటనే స్పందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి అత్యంత చొరవ చూపిస్తున్నారని సమావేశంలో పాల్గొన్న ముఖ్య వక్తలు ఎన్.టి.ఏ.ను కొనియాడారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని 1998 ఎశీటిఎస్ ఉపాధ్యాయుల సర్వీసును 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు ఈ ఏడాది ఏప్రిల్ లోపు పెంచి,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేపించేందుకు రాష్ట్ర నోబెల్ టీచర్స్ అసోసియేషన్ తగిన ప్రణాళికతో పనిచేస్తున్నద్ద న్నారు.ఈ విద్యా సంవత్సరశీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చిత్తూరు జిల్లాను రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలబెట్టిన సందర్భంగా తాము చిత్తూరు జిల్లా తరపున ఘన సన్మానం అందుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు , రాష్ట్ర రవాణాక్రీడల శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి, పార్వతీ పురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర, ఉత్తరాంధ్ర శాసన మండలి సభ్యులు ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి, మాజీ శాసన మండలి సభ్యులు పి.అశోక్ బాబు, ఎ.ఎస్. రామక్రిష్ణ,ఎన్టీఏ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాస రాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు,రాష్ట్ర టిఎన్టియుసి అధ్యక్షులు రఘురామరాజు లతో పాటు రాష్ట్రంలోని 26 జిల్లాల నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షప్రధాన కార్యదర్శిలు హాజరయ్యారన్నారు.



## ఊరి బడిని కాపాడుకుందాం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్,** ఊరి బడిని కాపాడుకుందామని యుటిఎఫ్ శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్ సి. వెంకటకృష్ణయ్య పిలుపు నిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మంగళవారం యుటిఎఫ్ డివిజన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 'ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం.. ఊరి బడిని కాపాడుకుందాం' గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక విద్యను నీరు గార్చేలా విద్యావ్యవస్థలో మార్పులను తీసుకొస్తున్నాయని మండిపడ్డారు. ఇందులో ఒకటి ప్రభుత్వ బడుల విలీనమని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల ను బలోపేతం చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు నడుంకట్టాలని పిలుపు నిచ్చారు. కుమారస్వామి, దేవరాల నిర్మల వయ్యాల మధు, మోహన్ బాబు, సూర్యప్రకాష్, జి శ్రీనివాసులు, హేమంబరదరరావు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గిరిజనుల అభివృద్ధికి కృషి

### - టిడిపి నేత ఎం సుబ్బయ్య



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ,** ఆంధ్రప్రదేశ్ గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య కోరారు. అనంతరం అమరావతి కేంద్ర కార్యాలయంలో ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు ఆర్థిక తోడ్పాటు, విద్యా మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఇందుకు నారా లోకేష్ బాబు సానుకూలంగా స్పందించి గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

## ప్రయోగాల ద్వారా విద్యార్థులు కొత్త జ్ఞానాన్ని సంపాదిస్తారు

**పలమనేరు మేజర్ న్యూస్** విద్యార్థులు పాఠశాల స్థాయిలో ప్రయోగాలు చేయడం ద్వారా కొత్త జ్ఞానం సంపాదిస్తారని జన విజ్ఞాన వేదిక నాయకులు విశ్రాంత డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాబు పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక నిర్వహించే యురేకాసైన్స్ ఎక్స్పో సైన్స్ ప్రయోగాల వీడియో పోటీలకు విద్యార్థులు తాము చేసిన ప్రయోగాలు వీడియోలు పంపాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేస్తూ పై విధంగా పేర్కొన్నారు. సీనియర్ జన విజ్ఞాన వేదిక నాయకులు కుమారస్వామి రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులలో నైపుణ్యాన్ని ఆలోచించే శక్తిని పెంపొందించేది ప్రయోగాలు మాత్రమే అని చెప్పారు.ఇన్నోవేషన్- టెక్నాలజీ, పర్యావరణం -వ్యవసాయ రంగము,అపోహలు -శాస్త్రీయ వివరణ.. ఇలా మూడు క్యాటగిరిలలో ప్రభుత్వ పాఠశాలలకు ప్రైవేటు పాఠశాలలకు వేరువేరుగా 8,9,10 తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రయోగాల వీడియోల కాంపిటీషన్ నిర్వహిస్తున్నారు. జిల్లాస్థాయిలో గెలిచిన ప్రయోగాల కు బహుమతి ప్రధానం ఉంటుంది. ఈ వీడియోలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసుకొని రాష్ట్ర స్థాయిలో కూడా బహుమతి ప్రధానం జరుగుతుంది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఈ- సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గిరిధరమూర్తి ,యుగంధర్ బాబు, కళ్యాణి, ఇతరులు పాల్గొన్నారు. వివరాలకు 9394782540 నంబర్ సంప్రదించగలరు.





## శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ముగిసిన అధ్యయనోత్సవాలు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జనవరి 28న ప్రారంభమైన అధ్యయనోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు ఆలయం నుంచి శ్రీ గోవిందరాజ స్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారు, శ్రీ విష్వక్సేనులవారు, శ్రీరామానుజాచార్యులు, శ్రీ నమ్మాళ్వార్, శ్రీ కూరత్తాళ్వార్, శ్రీ తిరుమంగైయాళ్వార్ ఉత్సవమూర్తుల ఊరేగింపు ప్రారంభమైంది. తిరుపతి వీధుల గుండా కపిలతీర్థానికి చేరుకున్న అనంతరం అక్కడ తిరుమంజనం, ఆస్థానం నిర్వహించారు. అక్కడినుంచి బయల్దేరి పిఆర్ గార్డెన్ మీదుగా మధ్యాహ్నం తిరిగి ఆలయానికి చేరుకుంది. సాయంత్రం 6.30 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో తిరుమల పెద్ద జీయర్ స్వామివారికి గజ మాలతో మర్యాద జరిగింది. అనంతరం సన్నిధిలో స్వామి, అమ్మవార్లకు ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవోనారాయణ చౌదరి, సూపరింటెండెంట్ చిరంజీవి, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ఎస్ వీ యూనివర్సిటీ లో ఘనంగా అబ్కారీ శాఖ స్పోర్ట్స్ డే

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మైదానంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ డే తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం శాఖ సిబ్బందిలో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, ఐక్యతను బలోపేతం చేయడం మరియు క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించబడుతోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన సుమారు 200 మంది ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఈ క్రీడా మహోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, టెన్నికోయిట్, బ్యాడ్మింటన్, టగ్ ఆఫ్ వార్ వంటి పలు క్రీడా విభాగాలలో పాల్గొన్న సిబ్బంది తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ప్రారంభ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్






మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. సిబ్బంది తమ పనులతో పాటు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ఇటువంటి క్రీడా కార్యక్రమాలు పరస్పర సహకారం మరియు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాకు చెందిన ఎక్సైజ్ శాఖ అధికారులు హాజరై పాల్గొన్న సిబ్బందిని అభినందించి ప్రోత్సహించారు. ఈ క్రీడా పోటీలు 10, 11 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించబడనున్నట్లు అధికారులు తెలిపారు. క్రీడా పోటీలు శాఖలో సానుకూల వాతావరణాన్ని సృష్టించడంతో పాటు జట్టు భావనను మరింత బలోపేతం చేస్తున్నాయి. కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ శాఖ అధికారులు అభినందనలు తెలియజేశారు.